ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha


PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 88, పేజీలు : 12 వెల : 6.50

తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

5లో



శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన రజనీకాంత్. చిత్రంలో చంద్రబాబునాయుడు, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు తదితరులు

## కృషి, పట్టుదల, ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

### 'నటరత్న' శతజయంతి అంకురార్పణ సభలో ప్రముఖనటుడు రజనీకాంత్

### చంద్రబాబు విజన్ ఉన్న నేత అంటూ ప్రశంసలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ అంటేనే కృషి, పట్టుదలకు,మొక్కవోని ధైర్యానికి నిదర్శనమని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ శ్లాఘించారు.రాజకీయాల్లో ఆయన చరిత్రను సృష్టించిన మహానేతని అభివర్ణించారు.తనకు రాజకీయాల గురించి మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. అయితే అందుకు తన అనుభవం,మనస్సు అంగీకరించడంలేదన్నారు. ప్రజల మధ్య నిలిచి పనిచేసే నాయకులు శాశ్వతం ప్రజల హృదయాల్లో నిలిచి పోతారన్నారు.అందుకు ఎన్టీఆర్ తార్కాణమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల అంకుర్పారణ సభ విజయవాడలో ప్రారంభమైంది.శుక్రవారం రాత్రి నగర శివారుల్లోని పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగిన సభకు ప్రఖ్యాతటీవీ యాంకర్ సుమ కనకాల సమన్వయకర్తగా వ్యవహరించగా దక్షణాది సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ.టీడీపీ అధినేత,ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు ఆయన సతీమణి లోకేశ్వరి ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు.వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ప్రతిమకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలపై రెండుపుస్తకాలను శతజయంతి కమిటీ ప్రచురించింది. ఎన్టీఆర్ అసెంబ్లీలో

≫2

## గ్రూప్-2 పరీక్షలకు కొత్త సిలబస్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2రాత పరీక్షలకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 450 మార్కులకుగాను రెండు దశల రాత పరీక్షల ద్వారా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) అభ్యర్థులను ఎంపిక చేయనుంది. మొదటి దశలో 150 మార్కులకు స్క్రీనింగ్ టెస్ట్, ఆ తరువాత రెండో దఫాలో 300మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే మెయిన్స్‌కు అర్హులవుతారు. ప్రిలిమ్స్‌లో కొత్తగా భారతీయ సమాజం అంశాన్ని చేర్చారు. సవరించిన సిలబస్ పరీక్షా విధానం ప్రకారం 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఉంటుంది. స్క్రీనింగ్ టెస్టులో భారతదేశ చరిత్ర, భూగోళ శాస్త్రం,భారతీయ సమాజం కరెంటు అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాలు

≫2

## ఎంబిబిఎస్ పేపర్ లీక్

### పరువు కోసం కమిటీలతో మూసిపెడుతున్న వర్శిటీ!

### అబ్జర్వర్ చక్రపాణి ఫొటోలు తీసి బయటకు పంపించిన వైనం

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంబిబిఎస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో రెండు పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. అవునని ఒప్పుకుంటే పరువు పోతుందన్న భావనతో విచారణకమిటీని వేసి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై కొందరువిద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.లీకేజీతో పరీక్షలు కొందరు

≫2

## ఇక 'జగనన్నకు చెబుదాం'



### మే 9 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం

### ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలకు తాజా సమాచారం

### ప్రత్యేకాధికారులుగా సీనియర్ ఐఎఎస్‌లు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలు లేకుండా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించే దిశలో మే నెల 9న నుంచి ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.దీని కోసం 1902 హెల్ప్‌లైన్ నెంబరును ఏర్పాటు చేసామని తెలిపారు.'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారు.వారి గ్రీవన్సస్ సలహాలను నేరుగా తెలియజేయవచ్చు,సీఎం జగన్,సీఎంవో ఈ గ్రీవెన్సస్ నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుంది.ఐవీఆర్ఎస్,ఎస్ఎంఎస్‌ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయి.అంతేకాకుండా ఇదే హెల్ప్ లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులు నుంచి ఫీడ్‌బ్యాక్‌కుడా తీసుకుంటుంది.గ్రామ,వార్డు సచివాలయాల్లోని వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి వివరిస్తారు.ఈ కార్యక్రమం అమలులో మూడు యంత్రాంగాలుంటాయి. సీఎంవో నుంచి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయి.ఈ కార్యక్రమానికి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రత్యేకాధికారిగా ఉంటారు.ప్రతి పక్షం రోజులకు ఒక సారి వీరు జిల్లాలను సందర్శించి,పర్యవేక్షణ చేస్తా,.జిల్లా కలెక్టర్లుతో కలిసి ఆయా అంశాల పరిష్కారం, కార్యచరణపై సమీక్షను నిర్వహిస్తారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారానికి రూ.3కోట్లను తక్షణ నిధిగా కలెక్టర్లుకు ఇస్తోంది.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో స్పందన కార్యక్రమంపై జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షను నిర్వహించారు.పేదలందరికి ఇళ్ళు,.జగనన్నకు చెబుదాం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు, ఏఎంసీలు, బీఎంసీలు,గృహనిర్మాణం, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం,జగనన్న భూహక్కు,భూరక్ష, ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లకు భూసేకరణ,నాడు,నేడు కింద అర్జీల పరిష్కారం తదితరంశాలపై సీఎం సమీక్షలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన పేరును కలిపారన్నారు,అంటే ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. స్పందనకు మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం అన్నారు.నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యమన్నారు.ఇండివిడ్యువల్ గ్రీవెన్స్‌ను అత్యంత నాణ్యమైన రీతిలో పరిష్కరించడమే దీని ఉద్దేశమన్నారు.హెల్ప్‌లైన్‌కు కాల్‌చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సీఎంవో,ప్రభుత్వశాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్,మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు.ఈ యూనిట్లును కలెక్టర్లు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలన్నారు.ప్రాజె

≫2

## అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వరుసగా మూడవ రోజు హైకోర్టులో వాదనలు సాగాయి. బుధవారం నుంచి సాగుతున్న వాదనలు శుక్రవారం మధ్యాహ్నం గంటపాటు సాగాయి. మొదట వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని, ఇదే విషయాన్ని సిబిఐ కూడా చెబుతోందని తెలిపారు. అయితే దీనిపై అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విబేధించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది సైతం తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని కోరారు. ఇలా గంటపాటు మూడు పక్షాల వాదనలు సాగాయి. ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు జడ్జి సురేందర్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వాదనలు విన్నా తీర్పు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు వున్నందున ఈ సెలవుల తరువాత అంటే జూన్ ఐదవ తేదీన తిరిగి విచారణ చేబడతామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అత్యవసరం వున్నందున తీర్పు ఈరోజే వెలువడితే మంచిదని మూడు పక్షాలు హైకోర్టును కోరగా జడ్జి అందుకు తిరస్కరించారు. అయితే తమ పని తాము చేసుకోవచ్చా? అని సిబిఐ తరపు న్యాయవాది జడ్జిని కోరారు. ఇందులో తాముకలుగజేసుకోమని ఆయన తెలిపారు.

≫2





శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న రజనీకాంత్

## చంద్రబాబు ఇంటికి తేనీటి విందుకు హాజరైన సూపర్‌స్టార్ రజనీకాంత్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇంటికి సూపర్‌స్టార్ రజనీకాంత్ తేనీటి విందుకు హాజరయ్యారు.ఆయన శుక్రవారం విజయవాడ (గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ ఘనస్వాగతం పలికారు.తన తండ్రి శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభకు ఆహ్వానించగానే వచ్చినందుకు బాలకృష్ణ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.అక్కడ నుంచి రజనీకాంత్ నోవెటెల్ హోటల్‌లో విశ్రాంతి తీసుకునే నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో రజనీకాంత్ తాడేపల్లి సమీపంలోని కరకట్టపై ఉన్న చంద్రబాబు నివాసానికి వెళ్లారు.చంద్రబాబు ఆయనకు సాదర స్వాగతం పలికారు.ఆయన ఉచితరీతిన సత్కరించారు. రజనీకాంత్‌కు చంద్రబాబు తేనీటి విందును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ కార్యక్రమాలకు తనకు అతిథిగా పిలవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఆయనతో కలిసి టైగర్ అనే చిత్రంలో సహ కథానాయకునిగా నటించే అవకాశం లభించిందన్నారు.బాలకృష్ణ కూడా అంతటి నటుడిగా ఎదిగారన్నారు. అక్కడ నుంచి రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణతో కలిసి ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ వేడుకలు జరుగుతున్న పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌కు బయలుదేరి వెళ్లారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఆయన కుటుంబ సభ్యులు,ఆయన అభిమానులు నిర్వహిస్తున్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఓ సావనీరును ప్రచురించడంతో పాటు, ఆయన జీవిత చరిత్రను తెలియచేయడానికి వీలుగా ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసారు. వీటితో పాటు ఎన్టీఆర్ ఆనాటి సందర్భాల్లో చేసిన ప్రసంగాలను రెండుపుస్తకాలను ముద్రించారు. వాటిని రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణ, ఎన్టీఆర్‌కుటుంబసభ్యుల సమక్షంలో ఆవిష్కరించేందుకు విజయవాడకు వచ్చారు.

# ఇక ‘జగనన్నకు చెబుదాం’

≫క్ మానిటరింగ్ యూనిట్లు ద్వారా పర్యవేక్షణ చేస్తేనే సాధ్యమన్నారు.ఈ యూనిట్లను సీఎంవో కూడా పర్యవేక్షిస్తుందన్నారు. గ్రీవెన్సు ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది చాలా ముఖ్యమైన విషయం అన్నారు.ఇండివిడ్యువల్,కుటుంబస్థాయిలో గ్రీవెన్స్,సి.రిజిస్టర్ అయిన గ్రీవెన్స్‌లో చేయడం, ప్రభుత్వ సేవలు,పథకాలపై ఎంక్వైరీ, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన కార్యక్రమాలు అన్నారు.స్పందన కార్యక్రమాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమ నిరంతర ప్రక్రియగా జరుగుతుందని విషయంపై అవగాహన కల్పించాలన్నారు.ఆయా సంక్షేమ పథకాలు నిర్దేశిత సమయాల్లో తీసుకోలేక పోయిన వారికి తిరిగి వాటిని అందిస్తామన్నారు.అర్హత వున్నవారికి సంక్షేమ ఉంటుందన్నారు.ప్రతి ఏడాది జూన్,డిసెంబరు నెలల్లో కారణాంతరాల వలన అర్హత ఉన్న సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి లబ్ది కల్పిస్తామన్నారు. సమావేశంలో నేమ్మగ భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. ప్రతి కలెక్టర్,ఎస్పీ అవినీతి నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమం అందరికి అందించాలన్నారు.రైతులకోసం కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అందుబాటులో నిలుస్తుందన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా పెడుతుందన్నారు.

తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకెల ద్వారా రైతులకు సరఫరా చేసామన్నారు. రైతు ముంగిటకే అన్ని సేవలు అందించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే దిశలో అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సుస్థిరమైన(ఎస్‌డీజీ) అభివృద్ధి లక్ష్యాలు సాధన ఆధారంగా కలెక్టర్లకు మార్కులుంటాయన్నారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో గడప,గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన తరువాత నెల రోజుల్లో ప్రాధాన్యత పనులు మొదలు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు.మనం అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మే నెల కల్లా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చే నెలలో అందించాలన్నారు.పేదలందరికి ఇళ్ల కార్యక్రమానికి సంబంధించి ఎటువంటినిధుల కొరత లేదన్నారు. 2022-23ఆర్థికసంవత్సరానికిరూ.10,200కోట్లు ఖర్చుచేసామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ప్రతి కళాశాలలోను ఎస్ఈబీ టోల్ ఫ్రీనంబరు ప్రదర్శించాలని సీఎంజగన్ అధికారులను ఆదేశించారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి,డీజీపీ కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక సీఎస్ అజయ్‌జైన్, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి, మహేశా భిప్పర్, శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, పాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్, ఐటిశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఏపిడిడిసిఎఫ్ ఎండి అహ్మద్‌బాబు, పాఠశాల విద్యా కమీషనర్ కాటమనేని భాస్కర్‌చ వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ హరికిరణ్,సెర్ప్ సీఈవో ఏఎండి ఇంతియాజ్,ఆయా శాఖల అది.కారులు పీఎస్ ప్రద్యుమ్న,కన్నబాబు, నివాస్,సూర్య కుమారి, శ్రీచక్రధర్‌బాబు,లక్ష్మీషా,డిఐజీ గోపినాథ్‌జెట్టి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం అమీన్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి, కడప పెద్దదర్గాను సందర్శించిన గవర్నర్ నజీర్

### అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నా: గవర్నర్

**కడప, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మొదట ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయం ఎదుట అర్చకులు గవర్నర్‌కు మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రంగ మండపంలో అర్చకులు గవర్నర్‌కు ఆశీర్వదించారు. జెఇఓ వీరబ్రహ్మం గవర్నర్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం రోడ్డు మార్గంలో కడప చేరుకున్నారు. పెద్ద దర్గాని విచ్చేసిన గవర్నర్‌కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కడప మేయర్ సురేష్ బాబు, కలెక్టర్ విజయ్ రామరాజుతో కలసి ప్రభుత్వ లాంచనాలతో దర్గాలో పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అంతకు ముందు దర్గా ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్, అతిథులకు ప్రభుత్వ లాంచనాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ నవీన్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, మిగతా అధికారులు పాల్గొన్నారు.

## కొత్త సిలబస్

≫ప్రశ్నలు వస్తాయి,మెయిన్స్‌లో రెండు పేపర్లు ఉండగా ఒక్కొక్కటి 150మార్కులు (మొత్తం 300) ఉంటుంది పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర,భారత రాజ్యాంగం,పేపర్-2 లో భారతదేశ, ఏపీ ఆర్థిక వ్యవస్థ,సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల నుంచి ప్రశ్నలు అడగనున్నారు. గ్రూప్-2 సిలబస్‌లో మార్పు చేస్తామని గతంలో ఏపీపీఎస్సీ వెల్లడించింది.ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.ఈ నేపథ్యంలో గ్రూప్-2 రాత పరీక్షకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది.ఈ మార్పు వలన అభ్యర్థులు ఇతర పోటీ పరీక్షలకు సమర్ధవంతంగా సిద్ధకావడానికి వీలుంటుందని అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు.సమగ్ర సిలబస్‌ను ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

≫ఈ విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని, సిబిఐ తన విధులు తాను నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. కనీ సం బెయిల్ పిటిషన్ తేలేవరకయినా అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఆపాలని, ఆఖరుకు రెండు వారాల సమయం అయినా ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని జడ్జి సురేందర్ స్పష్టం చేశారు. అయితే బెయి ల్ పిటిషన్‌పై తీర్పు ఇన్ని రోజులు రిజర్వ్‌లో వుంచడం బాగుండదని అత్యవసరం అయితే చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అభ్యర్థించాలని, వెకేషన్ బెంచ్‌కు మార్చుకో వచ్చని ఆయన సూచించారు. చీఫ్ జస్టిస్ ఎదుట కేసు అర్జన్సీ గురించి వివరిస్తే ఆయన నిర్ణయం తీసుకుంటారని జడ్జి సురేందర్ తెలిపారు.దీని తరువాత అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వద్దకు వెళ్లి ముందస్తు బెయిల్‌కోసం తమ అభ్యర్థనలను విన్నవించారు.అయితే చీఫ్‌జస్టిస్ కూడా దీనిపై ఇప్పటికిప్పుడు వాదనలు వినలేనని, ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని వెల్లడించారు.కాగా అవినాష్‌రెడ్డి తరపు న్యాయవాదులు విచారణ వాయిదాపై ఉత్తర్వుల ప్రతికోరడంతో శుక్రవారంరాత్రి లేదా శనివారంఇస్తామని సిజె తెలిపారు.

**నాంపల్లి సిబిఐ కోర్టుకు హాజరైన వివేకా హత్య కేసు నిందితులు...విచారణ జూన్ రెండుకు వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. దీనిపై విచారించిన కోర్టు తదుపరి విచారణను జూన్ రెండవ తేదీకి వాయిదా వేసింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:28/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 454275
2nd Prize Rs.7000/- 13419
3rd Prize Rs.3500/-
01654 09381 09426 34695 35339
51153 54277 72855 91259 92374
4th Prize Rs.200/-
0087 3530 3714 3851 4859 5723 7732
8081 8685 9484
5th Prize Rs.100/-
1049 1071 2521 3756 4079 4244 6526
7040 8003 8064
6th Prize Rs.50/-
0060 1727 3352 4755 6755 7955 9212
0206 1756 3364 4756 6781 7975 9350
0234 1937 3453 5024 6970 8159 9406
0302 1975 3510 5289 7261 8175 9529
0405 1984 3589 5634 7391 8213 9638
0432 2123 3815 5675 7468 8270 9676
0563 2300 4234 5855 7482 8552 9801
0589 2331 4249 5950 7484 8609 9814
0697 2570 4267 5954 7592 8620 9867
1014 2981 4314 6019 7686 8794 9940
1117 3049 4359 6089 7696 8923
1141 3061 4409 6309 7699 8940
1243 3220 4429 6418 7779 8962
1253 3244 4565 6524 7795 9154
1254 3315 4683 6642 7829 9184

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 138439
2nd Prize Rs.7000/- 59021
3rd Prize Rs.3500/-
00518 07521 12830 38806 42076
51952 68326 72160 74535 90968
4th Prize Rs.200/-
1456 1460 2375 2761 4241 6490 7128
7610 8309 9582
5th Prize Rs.100/-
0389 0676 4271 5335 5635 6006 6106
6228 6229 9813
6th Prize Rs.50/-
0032 1695 2959 4310 6161 7126 9313
0108 1848 3038 4676 6529 7523 9337
0234 1870 3052 4703 6585 7876 9573
0243 2182 3099 4864 6717 7908 9658
0325 2273 3123 4943 6725 8025 9712
0377 2303 3321 5167 6729 8088 9765
0579 2446 3421 5280 6767 8128 9799
0620 2470 3422 5497 6773 8369 9877
0785 2593 3424 5744 6803 8461 9929
0914 2617 3561 5766 6832 8472 9995
0942 2674 3673 5772 6861 8904
0965 2681 3826 5786 6918 8915
1171 2723 3958 5867 6965 9229
1224 2759 4061 5874 7029 9249
1562 2802 4154 6155 7038 9291

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:28/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 697568
2nd Prize Rs.7000/- 43748
3rd Prize Rs.3500/-
18646 24867 30626 35015 35179
47063 57872 66107 66332 74094
4th Prize Rs.200/-
0055 1485 3192 3272 4532 7020 7625
8550 9899 9919
5th Prize Rs.100/-
0122 0183 0286 1731 2360 2755 5651
6265 7508 7756
6th Prize Rs.50/-
0106 1599 2593 4219 5900 7137 8448
0282 1878 2687 4310 5903 7186 8478
0472 1952 2732 4443 5997 7240 8625
0595 2081 2805 4519 6093 7465 8682
0774 2138 2861 4524 6104 7669 8684
0848 2287 3084 4708 6201 7672 8878
0870 2297 3285 4715 6239 7708 9193
0876 2305 3302 4773 6406 7740 9384
0931 2329 3349 4789 6533 7746 9853
1072 2423 3439 5162 6644 7773 9938
1244 2461 3607 5170 6790 7842
1271 2494 3738 5230 7001 8024
1291 2508 3785 5306 7052 8377
1460 2513 3963 5511 7110 8382
1489 2515 4153 5733 7134 8434

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 393541
2nd Prize Rs.7000/- 84286
3rd Prize Rs.3500/-
08933 14965 34868 37598 37860
42199 77396 77843 92882 97802
4th Prize Rs.200/-
0988 1147 1187 2795 4128 4497 5532
7136 7395 8559
5th Prize Rs.100/-
0861 1327 1414 2599 3847 4020 4409
4983 7785 8979
6th Prize Rs.50/-
0153 1523 3003 4194 5428 7256 8662
0247 1694 3026 4247 5932 7282 8686
0384 1822 3040 4303 5957 7283 8938
0450 1917 3046 4379 5971 7363 8970
0619 2089 3060 4606 6016 7391 9078
0642 2385 3322 4706 6231 7555 9140
0668 2393 3436 4763 6258 7564 9225
0770 2465 3542 4769 6291 7738 9589
0814 2595 3631 4816 6329 8005 9861
0825 2712 3741 5006 6334 8153 9890
0914 2744 3897 5126 6399 8209
1208 2847 3901 5282 6473 8269
1338 2922 3988 5340 6555 8467
1502 2924 4005 5376 6581 8548
1512 2991 4158 5410 6910 8560

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739426
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
16041 25132 35347 45923 50782
52841 55737 63133 74352 82947
4th Prize Rs.200/-
0282 1758 2209 2213 3363 5205 7865
8362 8887 8903
5th Prize Rs.100/-
0388 0492 0783 2605 2654 3326 5908
7254 7973 8116
6th Prize Rs.50/-
0029 1336 2661 4065 6096 7902 8878
0049 1360 2735 4073 6162 7962 8901
0090 1391 2922 4268 6229 7967 9057
0190 1443 3007 4290 6272 8103 9094
0194 1560 3200 4478 6457 8121 9391
0205 1610 3241 4671 6601 8143 9470
0296 1614 3242 4845 6778 8218 9503
0509 1682 3317 5217 6797 8262 9508
0649 1833 3349 5248 6973 8486 9678
0760 1939 3353 5251 6995 8509 9836
0786 2121 3600 5337 7328 8544
1022 2207 3653 5432 7413 8627
1023 2280 3659 5515 7487 8741
1068 2329 3748 5812 7550 8809
1227 2528 3852 6051 7737 8815

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 274694
2nd Prize Rs.7000/- 05954
3rd Prize Rs.3500/-
08957 21824 22669 50196 51436
63419 78733 84102 92729 98526
4th Prize Rs.200/-
0540 1085 1758 3450 3965 4685 5984
6828 7030 7221
5th Prize Rs.100/-
1211 1915 2136 2833 3375 3907 4304
5218 6514 9956
6th Prize Rs.50/-
0226 2429 3808 5182 6888 8397 9618
0305 2842 3852 5331 6901 8511 9708
0368 2849 3858 5390 6912 8518 9792
0401 2997 3862 5452 6942 8611 9830
0755 3035 3897 5608 7006 8632 9846
0785 3037 3911 5717 7021 8813 9906
0795 3108 4007 5758 7035 8816 9907
1136 3268 4134 5856 7051 8878 9913
1205 3327 4523 5930 7055 9001 9932
1329 3342 4644 5965 7461 9090 9977
1526 3439 4761 5994 7834 9178
1622 3534 4877 6510 7962 9182
1888 3571 4992 6662 8096 9192
2190 3708 5027 6794 8105 9413
2223 3773 5147 6881 8322 9577

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 192189
2nd Prize Rs.7000/- 10231
3rd Prize Rs.3500/-
02497 17618 36412 51926 53409
68696 76335 81843 92828 99469
4th Prize Rs.200/-
0573 1358 1552 1773 4013 4391 5598
8035 9122 9512
5th Prize Rs.100/-
0037 0418 0463 0785 1015 1151 2725
3053 8314 9916
6th Prize Rs.50/-
0131 1564 3312 5032 6466 7519 8877
0307 1647 3574 5063 6519 7590 9022
0430 1857 3641 5105 6552 7641 9181
0503 1987 3719 5129 6578 7668 9205
0618 2188 3941 5185 6656 7679 9384
0659 2202 4002 5238 6679 7715 9389
0695 2221 4177 5555 6768 7811 9397
0739 2314 4181 5593 6799 7888 9436
0832 2467 4295 5652 6897 7931 9496
0867 2512 4348 5859 7065 8235 9746
0884 2527 4473 5883 7068 8291
0973 2928 4496 6067 7136 8411
1114 3036 4660 6074 7313 8602
1134 3052 4690 6199 7446 8801
1157 3128 4921 6214 7506 8804

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 479950
2nd Prize Rs.7000/- 99102
3rd Prize Rs.3500/-
05168 15960 26689 32362 38928
50188 61696 81282 96442 97643
4th Prize Rs.200/-
0205 0521 1939 2030 2875 3312 5376
5509 7246 8984
5th Prize Rs.100/-
0004 2594 3910 4108 4489 4659 6245
7434 8569 9005
6th Prize Rs.50/-
0031 1777 3681 4868 6005 7277 8963
0048 1809 3730 4976 6059 7423 9028
0102 2120 3759 5112 6077 7794 9058
0463 2234 3785 5199 6186 7905 9313
0524 2331 3884 5381 6291 8236 9403
0572 2344 4061 5435 6356 8340 9561
0762 2404 4070 5559 6520 8394 9622
1012 2603 4180 5565 6538 8627 9676
1118 2635 4280 5586 6830 8779 9813
1263 2901 4364 5668 6904 8851 9938
1549 2907 4395 5785 6946 8867
1637 2938 4527 5859 7019 8901
1684 2974 4671 5914 7096 8906
1713 3106 4719 5936 7107 8915
1733 3479 4857 5966 7115 8934

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 975645
2nd Prize Rs.7000/- 84784
3rd Prize Rs.3500/-
06264 37175 41069 51495 55118
65897 68298 82687 84257 90343
4th Prize Rs.200/-
0577 2756 2881 3095 3865 4091 4870
8396 9507 9581
5th Prize Rs.100/-
0369 1806 1910 2492 2922 3487 3663
5667 7129 7909
6th Prize Rs.50/-
0077 1576 2814 4750 5704 7534 9182
0081 1656 2822 4832 6070 7712 9221
0183 1663 2853 5008 6079 7735 9236
0203 1709 2959 5038 6229 7771 9411
0439 1842 3126 5069 6356 7789 9473
0488 1923 3324 5183 6396 8004 9573
0514 2021 3563 5249 6418 8179 9857
0569 2085 3701 5270 6539 8187 9912
0622 2124 3709 5273 6563 8402 9965
0653 2248 3814 5345 6674 8445 9986
0934 2326 4223 5516 6792 8551
1241 2353 4285 5518 6956 8571
1328 2360 4374 5539 7358 8675
1330 2628 4586 5543 7390 8732
1361 2777 4605 5607 7533 8820

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 737297
2nd Prize Rs.7000/- 67864
3rd Prize Rs.3500/-
00610 05604 07545 27592 48898
50252 70169 76453 82705 85273
4th Prize Rs.200/-
0345 0959 2392 2966 3116 3471 5392
5771 7067 8676
5th Prize Rs.100/-
0663 2689 2819 2969 5596 6807 8760
8996 9637 9992
6th Prize Rs.50/-
0007 1336 2828 3726 5601 6486 8582
0088 1344 2929 3764 5666 6544 8677
0452 1380 2980 3839 5688 6687 8753
0499 1520 3083 3843 5780 6695 8786
0662 1528 3095 3883 5812 6823 9028
0699 1585 3126 3888 5864 6824 9491
0723 1624 3318 4588 5950 7115 9523
0733 1633 3367 4632 5979 7280 9718
0885 1689 3422 4713 5983 7392 9739
0962 1933 3423 5095 6101 7684 9985
0985 2027 3461 5232 6152 7872
1005 2059 3479 5271 6174 7937
1039 2222 3605 5294 6226 8106
1085 2379 3610 5367 6309 8272
1317 2672 3669 5497 6350 8560

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:28/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 625904
2nd Prize Rs.7000/- 36447
3rd Prize Rs.3500/-
14548 25303 36208 47197 58401
58734 69419 71824 82725 93330
4th Prize Rs.200/-
0474 1348 2019 3321 3706 5576 6855
6858 6936 6986
5th Prize Rs.100/-
1217 3859 4342 5332 5686 5738 6813
6999 7932 8190
6th Prize Rs.50/-
0009 1372 3188 4104 5368 7223 9130
0069 1422 3191 4134 5507 7237 9227
0338 1543 3258 4138 5541 7376 9262
0343 1683 3401 4199 5711 7419 9348
0365 1831 3477 4235 5757 7507 9376
0525 2109 3479 4318 5782 7516 9458
0701 2169 3522 4367 5854 7568 9657
0740 2213 3682 4639 5935 7577 9723
0986 2314 3725 4657 6197 7791 9747
1016 2400 3766 4978 6296 8067 9979
1025 2479 3822 5097 6371 8126
1033 2516 3874 5189 6510 8341
1167 2568 3883 5243 6603 8443
1285 2631 3895 5302 6958 8461
1369 3051 4005 5340 7096 8494

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 357504
2nd Prize Rs.7000/- 92810
3rd Prize Rs.3500/-
13403 24612 35114 46315 57216
57673 68528 79429 81578 92250
4th Prize Rs.200/-
0027 2076 4338 5537 6864 7581 8342
8798 8881 9045
5th Prize Rs.100/-
1987 2669 3342 4232 4883 4961 5235
6053 7489 7491
6th Prize Rs.50/-
0023 0964 2777 4106 5372 7644 8927
0104 0969 2831 4230 5441 7670 8956
0118 1155 2939 4234 6033 7690 9009
0189 1272 3040 4271 6097 7695 9148
0303 1662 3072 4334 6214 7766 9227
0362 1698 3084 4441 6228 7812 9275
0558 1737 3123 4445 6235 7929 9336
0606 1844 3137 4596 6322 8081 9366
0648 1866 3190 4671 6469 8103 9636
0743 1898 3199 4695 6482 8365 9754
0751 2579 3356 4845 6812 8563
0766 2586 3387 5046 6848 8603
0837 2614 3457 5138 6965 8712
0918 2623 3718 5168 7208 8835
0929 2665 4043 5279 7313 8861

# కృషి, పట్టుదల,ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

≫ చేసిన ప్రసంగాలు ఒక పుస్తకంగా, ఆయన ప్రజలను చైతన్య పరుస్తూ చేసిన ప్రసంగాలతో మరో పుస్తకాన్ని తీసుకుని వచ్చారు.ఈ రెండు పుస్తకాలను సూపర్ స్టార్ రజనీకాంత్ ఆవిష్కరించారు.తొలి పత్రిని బాలకృష్ణకు,మలి పత్రిని చంద్రబాబుకు అందజేసారు.ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహానేత ఎన్టీఆర్ అన్నారు.ఆయన నటజీవితంలోను, రాజకీయ జీవితంలోను అద్భుతాలను సాధించారన్నారు.ప్రజలచేత నటుడుగా నిజమైన కథనాయకునిగా అన్పించుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లో, పరిపాలనా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు అపూర్వమైన్నారు.ఎన్టీఆర్ వంటి మహానీయుడు, యుగపురుషుని శతజయంతి ఉత్స వాల అంకుర్పాణ సభలకు తనను ముఖ్య అతిధిగా తనను ఆహ్వానించిన నందమూరి బాలకృష్ణకు, చంద్రబాబు నాయుడికి ఇతర కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఈ సభకు భారీగా అభిమానులు రావడం సంతోషంగా ఉందన్నారు.ఇంత పెద్దసభను చూస్తుంటే రాజకీయం గురించి మాట్లాడాలని ఉందన్నారు.అయితే అనుభవం వద్దని ఆపుతోందన్నారు. ఇటువంటి పెద్దవేడుకల్లో తాను తెలుగు మాట్లాడి చాలా రోజులందన్నారు.ఏదైనా తప్పుగా మాట్లా డితే క్షమించాలన్నారు. ఎలామాట్లాడాలో జ్ఞానం చెబుతుందన్నారు.ఎంత సేపు మాట్లాడాలనేది సభ చెబుతుందన్నారు.ఏం మాట్లాడకూడదో అనుభవం చెబుతుందన్నారు. రాజకీయాలకు సంబంధించి చెవిటి కప్ప పిట్టకథను ఆయన చెప్పారు. పేదల పక్షనా నిలిచిన ఎన్టీఆర్ వారి సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేసారన్నారు. ఒడిదుడుకుల్లోను ఆయన నిలద్రొక్కుని అనేక విజయాలను సాధించారన్నారు.కృషిపట్టుదల ఆయనలో ఉందన్నారు.ఎన్టీఆర్ పాతాళ భైరవి తనకు ప్రేరణ అన్నారు.అందుకే భైరవి అనేచిత్రం తొలి దశలో నటించాన్నారు.శ్రీకృష్ణ పాండవీయలో ఎన్టీఆర్ దుర్యోధన పాత్ర తనను ప్రభావితం చేసిందన్నారు. చంద్రబాబుతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.తన మిత్రుడు మోహన్ బాబు ఆయనను పరిచయం చేస్తూ భవిష్యత్తులో మంచి నేతగా చంద్రబాబుగా ఎదుగుతారని చెప్పాడన్నారు.తాము భావించినట్లుగానే ఆయన జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవగాహనతో రాణించగల సమర్ధుడన్నారు.ఆయన ఎంతో ముందుచూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసారన్నారు. హైదరాబాద్‌లో ఆయన ఐటి రంగానికి బీజం వేసారన్నారు.బిల్‌గ్రేట్స్ వంటి వారి కలిసి రాష్ట్రంలోఐటి పరిశ్రమలు స్థాపించినందునే చంద్రబాబును ఇతర రాష్ట్రాలు గుర్తించాయన్నారు. తాను రాజకీయాలు మాట్లాడటం లేదన్నారు.తన మిత్రుడు చంద్రబాబు గురించి ప్రస్తావించాలంటే నాలుగు మాటలు చెప్పాలన్నారు విజన్ ఉన్న చంద్రబాబుకు మంచి భవిష్యత్తు ఉం దన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి నడయాడిన ప్రాంతంలో ఈ వేడుక నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు.ఆయన నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు. పౌరాణిక, సాంఘిక, సామాజిక చిత్రాల్లో ఆయన నటనకు కళామతల్లి సంతోషించిందన్నారు.రాష్ట్రంలో రాజకీయాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడుతెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయ చైతన్యం తీసుకుని వచ్చార న్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు.దేశంలోనే మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారన్నారు.కిలో బియ్యం రూ.రెండుకు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుదన్నారు.పలు కుటుంబాలు కల్పిస్తూ, జనతా వస్త్రాలు పంపిణీ చేసారన్నారు. వృద్దులకు పెన్షన్ ,పక్కా,ఇళ్ళు, వారికి రూ.50కే విద్యుత్తు అందించారన్నారు.భూమిశిస్తు రద్దు చేసారన్నారు. తాలుకా వ్యవస్థను తీసివేసి,మండల వ్యవస్థను ఏర్పాటు చేసి,ప్రజల వద్దకు పాలనను తీసుకుని వెళ్ళినఘనుడన్నారు.విపక్షనేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తంగా నిలిపిన ఘనత ఆయనదన్నారు.ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలనే ఇతరులు అనుసరిస్తున్నారన్నారు.చంద్రబాబు కేంద్రం భారతరత్నను ప్రకటించాలన్నారు. రజనీ కాంత్ మానవత్వం ఉన్న వ్యక్తి అన్నారు.మంచికి అండగా నిలుస్తారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో మళ్ళీప్రజాపాలన వస్తుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తె నారా లోకేశ్వరి మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన సంస్కర్త తన తండ్రి అన్నారు.ఆయన కుమార్తెగా పుట్టడం ఎంతోసంతోషంగా ఉందన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు,ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వ కమిటీనాయకుడు తొండెపు దశరద్ జనా ర్దన్,ఎన్టీఆర్‌ను తనరచనల ద్వారా ఉత్తరాదికి పరిచయంచేసి సీనియర్‌పాత్రికేయుడు వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పేపర్ లీక్

≫రాస్తే... కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్పున్నారు. ఈ విషయాన్ని హెల్త్‌వర్సిటీ విచారణ కమిటీని వేసి విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయానికి సంబంధించి పూర్వపరాల్లోకివెళితే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ఎంబిబిఎస్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అందులో 25వ తేదీ అనాటమీ పేపర్-1 పరీక్ష జరగగా, 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష నిర్వహించారు. రెండు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్నూలు మెడికల్ కళాశాలకు సంబంధించి కర్నూలు నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్ ఇచ్చారు. దీంతో 135 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాస్తున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన డా.చక్రపాణి పేపర్లు లీక్ చేశారు. 25వ తేదీ ఇన్విజిలేటర్‌గా వెళ్లిన ఆయన తన మొబైల్ ఫోన్లో ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసుకున్నాడు. ఆ ఫోటోను ఆన్‌లైన్‌లో పంపించాడా? లేక బ్లూటూత్, స్క్రీన్ షాట్‌ల ద్వారా ఆఫ్‌లైన్‌లో పంపించాడా? తెలియదు మొత్తానికి అనాటమీ పేపర్ వన్ దిగ్విజయంగా బయటకు వెళ్లిపోయింది. అదే పరిస్థితి 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష రోజున కూడా జరిగింది. అప్పుడు దొరికిపోయాడు.

అతను సెల్ ఫోన్ ఎగ్జామ్ హాల్లోకి వెళ్లే ముందు డిపాజిట్ చేయకుండా ఎగ్జామ్ ప్రారంభమైన తర్వాత కొద్దిసేపటికి వచ్చి సెల్‌ఫోన్ డిపాజిట్ చేసే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడి సూపర్వైజర్లు ఆయన ఫోన్ తీసుకొని చెక్ చేశారు. అందులో అనాటమీ పేపర్-1, పేపర్-2 పరీక్ష పేపర్ల ఫోటోలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, అబ్జర్వర్ అక్కడికి చేరుకొని మొబైల్ ఫోన్ను తీసేసుకుని సదరు డాక్టర్ చక్రపాణిని పంపించి వేశారు.అనంతరం విషయం హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సర్లతో పాటు ఇతర అధికారులకు తెలిపారు. అయితే విషయం బయటకు రాకుండా 27వ తేదీ మూసేశారు. అయితే విషయం మీడియాకు తెలిసిపోయింది.దీంతో గురువారం మీడియా ప్రతినిధులు కర్నూలు మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు.చివరకు కొందరువిలేకరులు ప్రిన్సిపల్ రూమ్‌లోకి దూసుకువెళ్ళగా స్పందించిన చిన్నపాటి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పేపర్ లీక్ అయిందన్న విషయంపై వారు స్పష్టత ఇవ్వలేదు. కానీ ఎగ్జామ్ సెంటర్లో డ్యూటీ చేసిన చక్రపాణి అందరితోపాటు పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు సెల్‌ఫోన్ డిపాజిట్ చేయలేదని,ఆయన సెల్‌ఫోన్‌ను పరిశీలించగా అందులో అనాటమీ పేపం-1, పేపర్-2 ఫోటోలు ఉన్నాయని చెప్పారు.ఈ విషయంపై హెల్త్‌యూనివర్సిటీ అధికారులకు తెలియజేయగా వారు ఒక కమిటీ వేశారని, కమిటీ విచారణ జరుపుతుందని, నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ మీడియాకు వివరణఇచ్చారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్లో ఫోటో తీసిన ఫోటో ఆధారంగా పరీక్ష సమ యంలోనే జవాబులు విద్యార్థులకు చేరిపోయి ఉంటాయని దాంతో కాపీయింగ్‌చేసి ఉండవచ్చునని విద్యా ర్థులు అనుమానిస్తున్నారు.వర్సిటీఅధికారులు ప్రతిష్టకు పోకుండా వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని సదరుపరీక్షలు రెండు మళ్లీనిర్వహించాలని కొందరు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# తెలంగాణలో కొత్తగా 46 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,562పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5732 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,88,047మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,101 మంది కోలుకోగా (99.47శాతం) శుక్రవారం 55 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వారం - వర్జ్యం

**29-4-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
నవమి సా.04-50; ఆశ్లేష ఉ.11-37
వర్జ్యం రా.12-53 ల 02-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఖర్చులు అధికం. సహనం అలవరచుకోండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధికంగా ఖర్చు చేస్తారు. వ్యాపారులకు లాభం.

**సింహం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. అకారణంగా చింతిస్తారు.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం మీదే. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ఆర్థికంగా సంతృప్తికరం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం పర్యటనకు విస్తృత బందోబస్తు

## భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ దీపిక

**విజయనగరం, ఏప్రిల్28 ప్రభాతవార్త :** జిల్లాలోని భోగాపురంలో మే 3న నూతనంగా నిర్మించనున్న విమానాశ్రయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టనున్న బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో హెలిప్యాడ్, మీటింగు స్థలం ఉన్నందున జాతీయ రహదారిపై వాహనాల రాక, పోకలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, పార్కింగు స్థలాల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, అధికారులను నియమించడంతో పాటు, పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనేందుకు వచ్చే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, ప్రజలకు వేరు, వేరుగా పార్కింగు స్థలాలను కేటాయించామన్నారు. ముఖ్యమైన వ్యక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగు స్థలాల్లో వారి వాహనాలను మాత్రమే అనుమతించాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలం వద్ద బ్యారికేడింగు పటిష్టంగా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన విధులను, చేపట్టాల్సిన భద్రతా చర్యలను సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన ప్రాంతాలను, సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగు స్థలాలను సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సందర్శించాలని, నిర్వహించాల్సిన భద్రతా విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్బీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు విజయనాథ్, జి.రాంబాబు, ఇ.నర్సింహామూర్తి, జె.మురళి, బి.వెంకటరావు, సి.హెచ్.లక్ష్మణరావు, టి.వి.తిరుపతిరావు, రాజశేఖర్, జి.సంజీవరావు,ఎం.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, సింహాద్రి నాయుడు, ఎల్.అప్పలనాయుడు, కె.రవికుమార్, హెచ్.ఉపేంద్ర,ఎం.బుచ్చిరాజు, బి.నాగేశ్వరరావు, ఎస్.బాల సూర్యారావు, ఆర్ఐ రమణమూర్తి, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




శుక్రవారం జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరం: మంత్రి రోజా



**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరమని పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా దరణతో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటుపొడిచి అధికారంలోకి వచ్చిన ఘనుడు చంద్ర బాబు అన్నారు.ఏకంగా ఆయనను పార్టీ నుంచి పంపించేసారన్నారు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించడం చూస్తుంటే ఆయన ఎం తకైనా దిగజారుతాడనిపిస్తుందన్నారు. తడిగుడ్డతో గొంతు కోసే నైజం చంద్ర బాబుదన్నారు. చంద్రబాబు చేష్టలకు ఎన్టీఆర్ ఆత్మ ఎంత క్షోభిస్తోందోన న్నారు. అవ సరానికి ఎలాంటి నీచానికైనా దిగజారే వ్యక్తి రాజకీయాల్లో చంద్రబాబు ఒక్కరేనన్నారు.ప్రస్తుతం చం ద్రబాబు ప్రధాని మోడీపై కపట ప్రేమను చూపిస్తు న్నారన్నారు. భార్యని కుడా చూసుకోలేనోడు దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చంద్ర బాబు తిట్టారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా ప్యాకేజీకి ఒప్పుకుని వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం ప్రధానితో విభేదించినట్లు మాట మార్చడం చోద్యంగా ఉందన్నారు. జాతీయ మీడియాలో మోడీ విజన్ సూపర్ అని మాట్లాడుతున్నారన్నారు. నాలుక మడవడంలో చంద్రబాబు మంచి దిట్టన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల పట్ల కపటప్రేమ చూపిస్తున్నాడన్నారు.ఆయన ఆయా వర్గాలను మోసగించిన తీరు వారుఎప్పటికి మరిచిపోరన్నారు.సిఎం జగన్ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారన్న విషయం మొన్నటి మెగా సర్వేలో స్పష్టమైందన్నారు.

# ఎఎన్‌యు కీర్తి విశ్వవ్యాప్తం కావాలి

### జెఎన్‌టియు హెచ్, పూర్వ విసి ఆచార్య డి.ఎన్.రెడ్డి

### వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం



పూర్వ డిఆర్‌డిఓ చైర్మన్ ఆచార్య డి.ఎన్.రెడ్డిని సన్మానిస్తున్న ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్28, ప్రభాత వార్త:** వర్సిటీ దినదినాభివృద్ధి ద్వారా వస్తున్న కీర్తిప్రతిష్టలు విశ్వవ్యాప్తం కావాలని జెఎన్‌టియు మాజీ వీసి, డిఆర్‌డిఓ పూర్వ చైర్మన్, పూర్వ యుజిసి సభ్యులు ఆచార్య డి.ఎన్.రెడ్డి సూచించారు. శుక్రవారం వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆచార్యడి. ఎన్.రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పురోగతి నిరంతరం కొనసాగాలని అన్నారు. జాతీయ నూతన విద్యావిధానం ద్వారా వేగంగా విద్యా విషయక అంశాలపై కొత్త అంశాలు బోదనలోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా డిజిటలైజేషన్ వినియోగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర విద్యాశాఖ అందించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకును ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) నుంచి మంచి గ్రేడును పొందడం, అలాగే యూనివర్సిటీ సాధిస్తున్న ప్రపంచస్థాయి ర్యాంకులను ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి అనే అంశాలపై చర్చించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ నుంచి నిధుల సమీకరణకు ఉన్న అవకాశాలను వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. ఆయన సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని వర్సిటీ ఉన్నతికి, విశ్వవ్యాప్త కీర్తికి నిరంతరం కృషిచేస్తామని వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.

ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్, పాలకమండలి సభ్యురాలు సరస్వతీ రాజు అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

**విజయనగరం (భోగాపురం) ఏప్రిల్ 28ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమని, ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్పీ దీపిక, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీఎం సభాస్థలిని శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్, అక్కడి నుంచి సభాస్థలికి చేరుకొనే మార్గాన్ని, శిలాఫలకాలు, భూమిపూజ, జీఎమ్మార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, వేదిక, బారికేడింగ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంభందిత అధికారులతో చర్చించారు. పలు సూచనలు చేశారు.రాష్ట్రానికే తలమానికమైన భోగాపురం విమానాశ్రయం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే ఫిష్ లాండింగ్ సెంటర్, సాగు త్రాగు నీటి అవసరాలను తీర్చే ప్రతిష్టాత్మక తారకరామ తీర్థసాగర్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నందున, వాటి విశిష్టతలు తెలిపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో జెడ్పీ సిఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, ట్రాన్స్ కో ఎస్ఈ నాగేశ్వరావు, మత్స్య శాఖ డిడి నిర్మలకుమారి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, డిపివో శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రిరాములనాయుడు, డిఆర్‌డిఏ పిడి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడిసుధాకర రావు, ఎస్‌డిసిలు పద్మలత, సుదర్శన దొర, వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.




చిరుధాన్యాల వంటకాన్ని కలెక్టర్‌కు తినిపిస్తున్న దృశ్యం

## చిరుధాన్యాలతో ఆరోగ్యం: కలెక్టర్ గౌతమి

### వారానికి ఒక రోజు మిల్లెట్ డే ప్రకటించుకోండి

### బిపి, షుగర్ వాళ్లకు మిల్లెట్స్ ఎంతో ఉపయోగం

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన పోషకాలు అందించే చిరు ధాన్యాలు చిరుధాన్యాలు అని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. స్థానిక పంగల్ రోడ్డు వద్దనున్న టిటిడిసిలో నిర్వహించిన మిల్లెట్ మహోత్సవ్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం చిరుధాన్యాల పుట్టినిల్లు అన్నారు. అయితే చిరుధాన్యాలకు ప్రజలు దూరం కావడం వల్ల ప్రతి పది మందిలో నలుగురు బిపి, షుగర్‌లతో బాధపడే పరిస్థితి వచ్చిందని, గతంలో కంటే ఎక్కువగారక్తహీనత నేడు మహిళల్లో కనిపిస్తోందని అన్నారు. ఈ సమస్యలకు చిరుధాన్యాలే పరిష్కారమన్నారు. ప్రజలు వారంలో ఒకరోజు మిల్లెట్ డేగా కేటాయించుకుని కేవలం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మాత్రమే తినడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిరుధాన్యాలను పండించడం ఆర్థికంగా రైతులకు, ఆరోగ్యపరంగా ప్రజలకు, ప్రకృతికి కూడా మంచిదన్నారు. మిల్లెట్ మహోత్సవ్‌లోని స్టాళ్లలో చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మూడున్నర ఎకరాలలో 8 క్వింటాళ్ల అండుకొర్రలు పండించిన రైతు రాజశేఖర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిపిఎం లక్ష్మానాయక్, ఎల్డీఎం నాగరాజరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, శాస్త్రవేత్తలు సహదేవరెడ్డి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శివయ్యకు చిన్నకొటాయ్ ఉత్సవం

### మే 4 నుంచి ధారాపాత్ర



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్స వాలు,సేవలు భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 29నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్స వం నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు శుక్రవారం వివరించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అనుబంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్స వాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్స వాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్స వం నిర్వహిస్తారు.ఈ ఏడాది శోభాకృత్ నామ సంవత్స రం చిన్న కోటాయ్ ఉత్స వం ఈ నెల 29 నుంచి మే 5వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్స వం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్స వంగా ఆలయ ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు.అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపా రాధన,హారతులు అందించి ఆల యానికి చేర్చబడుతుంద న్నారు.మే 5న గ్రామోత్స వం నిర్వహిస్తామని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు.

**4 నుంచి డొల్లు కత్తెర :శివయ్యకు ధారా పాత్ర:** సంప్రదాయాలు, సంస్కతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మే నెల 4 నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి సాగర్‌బాబు తెలిపారు. శోభకృత్ నామ సంవత్స రం వైశాఖ చిత్త శుద్ధి చవితి బుధవారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నెలకొల్పబడుతుందని వివరించారు.ఇదే ప్రత్యేకతరహా అన్నారు. ఈ నెల 4నరెండవ కాలాభిషేకం తరువాత దారా పాత్ర ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 11నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 29 వరకు కొనసాగుతుందన్నారు. 29నఉదయం 7.14గంలకు కత్తెర త్యాగం జరుగుతుం దని ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్‌అంజూరు శ్రీనివాసులు వివరించారు. ఈ సమ యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మే 13న ఉమ్మడి జిల్లాలో లోక్ అదాలత్

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** మే 13న నిర్వహించనున్న లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని అనంతపురం, సత్యసాయిజిల్లా కలెక్టర్లు ఎం.గౌతమి, అరుణ్‌బాబు, ఎస్పీలు కంచి శ్రీనివాసరావు, ఎస్‌వి మాధవ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ ట్రయల్స్‌గా ఉంటూ జైళ్లలో ఉంటున్న బాధజతుల కేసులకు సంబంధించిన చార్జిషీటు త్వరగా ఫైల్ చేయాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్పీలను కోరారు. ఈ సమావేశంలో అత్యాచారానికి గురైన ఓ బాధితురాలికి పరిహారంగా రూ.7లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్

# విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం

### కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ పరిసర ప్రాంతాల్లో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. పట్టణంలోని శ్రీపరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబ్డాంగ్ లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త అధ్యాయాన్ని నెలకొల్పుతూ కియా లైబ్రెరీ బ్లాక్‌ను ప్రారంభించడం పట్ల కియా ఇండియా ఆనందంగా ఉందన్నారు. ఈ కళాశాలలో చదువుతున్న పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, కొత్తచెరువు మండలాల్లోని 83 గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఈ సదుపాయం లెర్నింగ్ హబ్‌గా మారనుందన్నారు.

కియా లైబ్రెరీ బ్లాక్ అనేక కార్యక్రమాల ద్వారా పొరుగు ప్రాంతాలను మెరుగు పర్చడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. సమాజంలోని అన్ని విధాలుగా సహాయం చేయడానికి సిఎస్ఆర్ కార్యకలాపాలను కొనసాగిస్తామని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్ ప్రారం భోత్స వం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ డిజిటల్ లైబ్రెరీ ద్వారా విద్యార్థులు మ రింతగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కియా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం పబ్లిక్ నోటీసు

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్: ముంబై - పూణే రోడ్, అకుర్ది, పూణే – 411035**

సంబంధిత ఋణగ్రహీతలకు మరియు సాధారణ పజలకు BFL ద్వారా తెలియజేయబడునది ఏమనగా, పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఋణం తీర్చవలసిన సమయానికి ఋణగ్రహీతలు ఆ ఋణానికి సంబంధించి తీర్చవలసిన ఋణాన్ని తీర్చకపోవడం వల్ల లేదా అవసరమైన మార్జిన్ అందించాలేకపోవడం వల్ల ఋణం తీసుకొనే సమయంలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు "యథాతథంగా" వేలం వేయబడతాయి. బిడ్డర్‌లు శ్రీ కింది నిబంధనలకు కట్టుబడి ఉండాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ పబ్లిక్ నోటీసు (లోన్, ఆభరణాలు, స్థూల బరువు, స్థలం, వేలం తేదీ) యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయడానికి ఈ పక్కన ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి

(b) ఈ పబ్లిక్ వేలానికి సంబంధించిన పూర్తి బిడ్డర్ నిబంధనలను, షరతులను ("T&CS") చదవడానికి, ఈ వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయండి - https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf;

(c) షరతులను అర్థం చేసుకోవడానికి వేలం తేదీకి ముందు లేదా ముందు ఫ్రండ్ టాన్స్‌ఫర్ (NEFT/RTGS) ద్వారా 25,000/- ఆర్నెస్ట్ మనీ డిపాజిట్ పంపించాలి.

(d) ఉదయం 10 గంటలకు వేలం జరిగే వేదిక వద్ద స్వయంగా హాజరు కావాలి;

(e) వేలం జరిగే వేదిక వద్దకు చెల్లుబాటయ్యే ఐడి కార్డ్ లేదా పాన్ కార్డ్ తీసుకువెళ్ళాలి

నన్ను స్కాన్ చేయండి

వేలం జరిగే వేదిక మరియు తేదీలో ఏదైనా మార్పు ఉంటే, వేలం క్రేందంలో తెలుస్తుంది. పైన పేర్కొన్న నిబంధనలకు మీ బిడ్ సమర్పణ డీమ్డ్ యాక్సెప్టెన్స్ గా పరిగణించబడుతుంది. పబ్లిక్ వేలం వికయాన్ని నిలిపివేసినా లేదా రద్దు చేసిన సందర్భంలో, BFL మే, ఋణగహీత (లు) అక్కడే ఉన్న సందర్భంలో కూడా ఆభరణాలను వేలం ద్వారా విక్రయించే హక్కును కలిగి ఉంటుంది. ఏవైనా విచారణల కోసం, మీరు ఈ ఇమెయిల్ ID వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు – gold.auction@bajajfinserv.in

అడోని (12-05-23): P4J4GOL4040674, 4193165, 4052129 అక్కయ్యపాలెం GI (12-05-23): PI90GOL3957149, 4102584, 4055262, 4161504, 3836480, 4160844, 3900034 అమలాపురం (12-05-23): P5T2GOL4029591, 4170208, 4010180, 4144423, 4136424, 4144481, 4046605, 4028978, 4036914, 4036674, 4039339, 4043300, 4043552, 4020661 అనకాపల్లి (12-05-23): P570GOL4036382, 3957725, 3957605, 3964427, 4139675, 4124652, 4124567, 4105601, 3870771, 4036430, 4009817, 4010003, 4010167, 4122038, 4052388, 4052285, 4036116, 4036149, 4171745, 3901115 అనంతపూర్ (12-05-23): P567GOL4060204, 4060105, 3965140, 4046470, 4078574, 4106473 భీమవరం (12-05-23): P519GOL4109972 చీరలు (12-05-23): P6R9GOL4032149, 3928269, 3857854, 3929011, 4195136, 4144082, 3965326, 3965223, 4022984, 4043353, 4177479, 4060866, 4192690, 4061026, 3877223, 3877116, 4010121, 4086864, 4086906 కడపా (12-05-23): P583GOL4112893, 4036342 డాబాగార్డెన్స్ GL (12-05-23): PI55GOL4113914, 4135721 ధర్మవరం (12-05-23): P6Z7GOL4040020 ద్వారకా నగర్ GL (12-05-23): PI52GOL4090673, 4130516, 4029886, 4110786, 4114766, 4191847, 4102757, 4037122, 4151669, 4131429, 4007410, 4160912 ఏలూరు (12-05-23): P566GOL4044084, 4143669, 4051991, 4036611, 4036633, 4121981, 4121926, 4027620, 4170710 గిద్దలూరు (12-05-23): PU35GOL4036126 గుడివాడ (12-05-23): P563GOL4103503, 4177030, 4144184, 4061447, 4136199, 4145314, 4013779, 4136680, 4136750, 4044574, 4045032, 4144541, 4121566, 4043198, 4036294, 4037080, 4037119 గూడూరు (13-05-23): P5N7GOL4125132, 4130383, 4124962, 3929997, 3929906, 3929857, 4067770 గుంటూరు (13-05-23): P443GOL4105092, 4105205, 4152194, 4038722 HB కాలనీ GL (13-05-23): PI58GOL3861334, 4063476, 4193042, 4113780 హిందూపూర్ (13-05-23): P4J6GOL4192998, 4137114, 4027978 జంగారెడ్డిగూడెం (13-05-23): PU29GOL4078628, 4079049, 4129077, 4146762, 4110801, 4043467, 4136662, 4171932, 4170410, 4170348, 4170237, 4177982 కాకినాడ (13-05-23): P469GOL4110395, 4172423, 4172353, 3914837, 3914853, 4186500, 4122931 కంచర పాలెం GL (13-05-23): PI54GOL4001717, 4155077, 4097878, 4147157, 4088619, 3900108 కావలి (13-05-23): P6L6GOL4036870, 4037013, 4053779, 4053945, 4070150, 4095278 కొత్తపేట గుంటూరు (13-05-23): P73FGOL4087661, 4046883, 4153142, 4003296, 4110199, 4020830, 4045155 కూర్మన్నపాలెం GL (13-05-23): PI57GOL3862145, 4022626, 4131741, 3874513, 3848086, 4056236, 4091075, 4090967, 4083561, 4083722, 4083128, 4184988, 4185052, 4160942, 4112176, 4158479, 3849004, 4103345, 3899007, 4160039, 4145514, 4124692, 4139749, 3934880, 4000074, 4122533, 3927989 కర్నూలు (13-05-23): P482GOL4139130, 4139174, 4177721, 4028493, 4139087, 4139057, 4138972, 3878452, 4106193, 4088093, 4027611, 3915634, 4009470, 4139015, 3919675, 4087284, 4046218, 4006725, 4006802 మచిలీపట్నం (13-05-23): P5L7GOL4165460 మదనపల్లె (13-05-23): P6Q8GOL4014910, 4086810, 4086786 మధురవాడ GL (15-05-23): PI93GOL4154500, 3307668, 4090564, 4194936, 4195007, 4185113, 4010123, 4113879, 3940733, 4110699 మార్కాపూర్ (15-05-23): PW03GOL4044034, 4028101, 3890258, 3890214, 4053056, 4185393, 4143852, 4145327, 4081614 మద్రిపాలెం GL (15-05-23): PI94GOL4194835, 4053498, 4110570 నంద్యాల (15-05-23): P4J5GOL4138869, 4052117, 4103714, 4103654, 4103836, 4154174 నరసరావుపేట (15-05-23): P6W7GOL4177822, 4145254, 4145142, 3993876 నెల్లూరు (15-05-23): P468GOL4145037, 4107019, 3871161, 4192639, 4192682, 4192967, 3952476, 3952550, 3952571, 3952632, 4078558, 4043724, 4053084, 3899542, 4192139, 4112550, 3949417, 4139576, 4159549, 4159736, 4110131, 4110143, 3951234, 4003913, 4015750, 4015682, 4110196, 4162218, 3848217 నెల్లూరు GI (15-05-23): P19IGOL4052286, 4052372, 4052515, 4052559, 4052447, 4052219, 4121727, 3877685, 3871349, 3882694, 3935469, 3935600, 3935556, 3935415, 3935489, 4091254, 4103284, 3950861, 4153697, 3913876, 4111730, 3907262, 3907467, 3844124, 3948373, 3950942, 3964348, 3964256, 4071067, 4138297, 4054392, 3965215, 4098408, 3979893, 4105799 కొత్త గాజువాక GL (15-05-23): PI53GOL4083133, 4146719, 4158627, 4007386, 4172538, 4082861, 4089372, 4166807, 4166616, 4166698, 4166767, 4166889, 4095380, 4067692, 4187596 పాతది గాజువాక GL (15-05-23): PB47GOL4144035, 4009309, 4009736, 4124738, 4184671, 4110082, 4144244, 4111921, 4137666 ఒంగోలు (15-05-23): P564GOL4132074, 4153586, 4161684, 4187263, 4187328, 4110459, 4110463, 4165421, 4020785, 4177857, 4002098 పాలకొల్లు (15-05-23): P6Y1GOL4192581 పెదవాల్తేర్ GL (15-05-23): PI56GOL4186750 పెందుర్తి GL (16-05-23): PI92GOL3863745, 3901348, 4158761, 3928024, 4069691, 4032470, 4030295, 4135737, 4165207, 3480671, 4045755, 3999785, 4102460, 4177206, 4061166, 4128822, 4059978, 4022440, 4081692, 4097715, 4071142, 4154575, 3836890, 4105645, 4099077, 4045256, 3868021, 4082890, 4001316, 3848317 పిడుగురాళ్ల (16-05-23): PT59GOL4029120, 3867887 పీలేరు (16-05-23): P6U9GOL4121233, 3985920, 3959935 ప్రొద్దుటూరు (16-05-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (16-05-23): PW04GOL3707820, 4078290, 3951543, 3948650, 3858083, 3958794 రాజమండ్రి (16-05-23): P467GOL4088613, 4060997, 4154403, 4139324, 4147470, 4032925, 3856472, 4130343, 4040422, 4063230 రాజం (16-05-23): PU36GOL4180310, 4051088, 4078571 రవీంద్ర నగర్ GL (16-05-23): PI95GOL4129185, 4138896, 4006971, 4173400, 4129544, 3899262 రాయచోటి (16-05-23): P6Y3GOL3912759, 4096081, 4095959, 3830950, 4008238, 4008323, 3831329, 4196228, 3980592, 3980690, 4169985, 4031155, 3964236, 3830741, 4114331 శ్రీకాకుళం (16-05-23): P525GOL4170436, 4122505, 4122425, 4170487, 4170325 శ్రీకాళహస్తి (16-05-23): PX96GOL4135608, 3914375, 3971951 శృంగవరపు కోట (16-05-23): P25WGOL3958943, 4043711, 4078435, 4016236, 4171836, 4112310, 4090147, 4137300, 4114578, 4137478 సూళ్లూరుపేట (16-05-23): PT47GOL3862375, 4159068, 3914634, 3836644, 3890423, 4177041, 4152091, 4082971, 4192874, 3981981 తాడేపల్లిగూడెం (17-05-23): P6I5GOL4161778 తాడిపత్రి (17-05-23): P6F5GOL4129074, 4129699, 3964097 తణుకు (17-05-23): P6I4GOL4131921, 3897439, 4143730, 4001356, 4123330, 4122228, 4123096, 4152442, 3982303, 4185598, 3844317, 3981720, 3981836, 4098226, 3845505, 3966127, 3966240, 3966019, 4062851, 3956831, 3956667, 3951172, 4110189 తెనాలి (17-05-23): P5L0GOL3829448, 4131571, 4171710, 3979307 తిరుపతి (17-05-23): P442GOL4138561, 4138366, 4139065, 4139241, 4138641, 4138685, 3981550, 4139034, 4137714, 4180539, 3899583, 3899353, 3963439, 4138809, 3854993, 3963991, 3963964, 4154275, 4062792, 3989575, 4079471, 4031072, 4130798, 4121065, 4095674, 4135585, 3978428, 3957526, 4071618, 3980747, 3982702, 3967111, 3972037, 3971932, 3935662, 3973721, 3973563, 3973861, 4044682, 4170794, 4082644, 3982533, 3974640, 3974757, 3971456, 4146465 తుని (17-05-23): P6I3GOL4122846, 4122706, 4130876, 4131051, 4136658 విజయవాడ (17-05-23): P409GOL4123710, 4124785, 4110286, 4139615, 4020660, 4081089, 4139716, 4138830, 4139778, 4139740, 4078535, 3959384, 3904629, 3904621, 3966781, 4031341, 3913115, 4138864, 4171951, 4122597, 4061642, 3967349, 3967037, 3967104, 4028779, 4131551, 4131568, 4137196, 3855064, 3935136, 3935003, 4029054, 4029093 విజయవాడ అడిషనల్ (17-05-23): PA76GOL4046105, 4130299, 4124714, 4124781, 4178410, 4147909, 4147876, 4068468, 4144916 వైజాగ్ (17-05-23): P408GOL4078619, 4043957, 4104392, 4158981, 4002037, 3980569, 3849360, 4112639, 4146578, 4021526, 4146905, 4080360, 4061991, 3843755, 4129956, 4029681, 4106880, 4061683, 4044756, 4160695, 4020499, 4195072, 4037152 వైజాగ్ గోపాలపట్నం GL (17-05-23): PB91GOL3985237, 4032758, 4110114, 4070006, 4194824, 4054152, 4054892, 4043563, 4017137, 4110144, 4120762, 4046054, 4043623, 4172129, 4098063, 4089540, 3645979, 4144500, 4070501, 4194688, 4014228, 4051490 విజయనగరం (17-05-23): P470GOL3932839, 4106816, 3924587, 3933095, 3933237, 3705484, 3978936, 4082405, 4082511, 4099026, 4195867, 4196080, 4160326, 4187753, 4170150, 3924659, 4173121, 4173200, 3885548, 3899410, 3898970, 4138061, 4064081, 3673016

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**


వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధంఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించ గలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీ పాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గతీసి అడిగింది. ఈ దుర్మార్గాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లుఅంటే ఆ నీళ్లు పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.



అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.

మార్టిన్ లూథర్ కింగ్



ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.

శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు

### అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీష్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తామూ ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

### జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిరబంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుపెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచినీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వడ్లు తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

### ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్ల దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరొకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్యఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా... అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి

కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్ల అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బ తీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపథంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహోపకరణాలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్



పిన్నింటి బాలాజీరావు

సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యావసరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్తుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయననుఅందరూ హామేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్ఎస్ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హామేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బతింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్టు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వెళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిసైళ్ల ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

## వైభవంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర
# స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

తుని, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : తుని మండలం ఎస్.అన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉత్తర ప్రారంభ స్నాపనం, విశ్వక్సేన పూజ, అంకురార్పణ.పూజ, వైనతీయప్రతిష్ట పూజా కార్యక్రమాలు వేద పండితుల

⏭ తరువాయి 6లో..








తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# మే 1న
## అరుణాచలం ప్రత్యేక ఆర్టీసీ బస్సు

రావులపాలెం, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) : వైశాఖ పూర్ణిమ సందర్భంగా రావులపాలెం ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కే.డీ.ఎం.ఎస్.కుమార్ తెలిపారు. మే 1వ తేదీన రావులపాలెంలో బయలుదేరి వివిధ పుణ్యక్షేత్రాల మీదుగా 5వ తేదీ నాటికి అరుణాచలం చేరుకుంటుందని, అరుణాచలంలో గిరి ప్రదక్షిణ అనంతరం బయలుదేరి 6వ తేదీ రాత్రికి రావులపాలెం చేరుకుంటుందని చెప్పారు. ఈ 5 రోజుల యాత్రకు టికెట్ ధర రూ.4000 ఉంటుందని తెలిపారు. ఈ యాత్రలో తిరుత్తని, కాంచీపురం, చిదంబరం, కుంభకోణం, తంజావూరు, శ్రీరంగం, జంబుకేశ్వర్, అరుణాచలం, శ్రీకాళహస్తి క్షేత్రాలను దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. మరిన్ని వివరాలు, టికెట్ల కోసం అసిస్టెంట్ మేనేజర్ ను ఫోన్ లో (సెల్ 7382911871) సంప్రదించాలని సూచించారు.

## దుర్గా మీనాక్షి ఆలయంలో
# ప్రత్యేక పూజలు



- తరువాయి 6లో..

## ఇందిరమ్మ కాలనీవాసులకు
# ఇళ్ల పట్టాలు పంపిణీ

• హోంమంత్రి తానేటి వనిత



రాజమహేంద్రవరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని రాష్ట్ర హోంమంత్రి, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వాసులకు శుక్రవారం హోంమంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. మొదటి విడతగా మొత్తం 780 కుటుంబాలకు పట్టాలు పంపిణీ జరుగుతుందని, అర్హులై ఉన్న ఎవరైనా మిగిలి ఉన్నా అందరికీ పంపిణీ చేస్తామని హోంమంత్రి తెలిపారు.ఈ

⏭ తరువాయి 6లో..

## మత్స్యకారులకు
# బాసటగా జనసేన

• అర్హులందరికీ పరిహారం ఇవ్వాలిలి • జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

కాకినాడ సిటీ, ఏప్రిల్ 28,(ప్రభాతవార్త) : సముద్రంలో వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారునికి జనసేన బాసటగా నిలుస్తుందని ఈ వేట విరామ సమయంలో వారికి ప్రభుత్వ పరిహారాన్ని సకాలంలో అందించాలని జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల పొట్ట కొట్టే జీవో నెంబర్ 2170 ని వెంటనే రద్దు చేయాలన్నారు. శుక్రవారం కాకినాడ ఏటిమొగ ప్రాంతంలో ఉన్న మత్స్యశాఖ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మత్స్యకారుల బాసటగా జనసేన భారీ సభను నిర్వహించింది. ఈ సభకు జనసేన పార్టీ పీఏసీ

- తరువాయి 6లో..





## వ్యవసాయ నిపుణులుగా కౌలు
# రైతులకు గుర్తింపు

ఏవో విజయకుమార్

అంబాజీపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : కౌలు రైతులను వ్యవసాయ నిపుణులుగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని మండల వ్యవసాయాధికారి సిహెచ్.డి.విజయకుమార్ తెలిపారు. మాచవరం పంచాయతీ కార్యాలయంలో డీసీసీబీ బ్యాంకు, వ్యవసాయ శాఖ,రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన కౌలు కార్డులు, రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ కౌలు రైతులను తక్షణమే గుర్తించి కార్డులు మంజూరు చేయడమే కాకుండా వారికి రుణాలు అందించనున్నట్లు కౌలు రైతుల యొక్క ఆదాయం పెంపొందించేందుకు సకాలంలో రుణాలు అందిచడమే లక్ష్యమన్నారు. 10 మండలాల్లో ఒక్కొక్క గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారన్నారు. కౌలు రైతులకు రుణాలను అందించేందుకు గాను మాచవరం గ్రామం పైలెట్ గ్రామంగా ఎంపికైందన్నారు. కౌలు రైతులకు గరిష్టంగా రూ.లక్ష రుణాలు ఇవ్వనున్నారన్నారు. తీసుకున్న రుణాన్ని తిరిగి 11 నెలల్లో చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ సూపర్వైజర్ రవితేజ,డిప్యూటీ తహసీల్దార్ పీఎస్వి.లక్ష్మి, వీఆర్వో రమేష్, వీఏవీలు, వీహెచీలు, కౌలు రైతులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగున్నర నెలల్లో
## ఐదు లక్షల బ్రేక్ ఫాస్ట్ మీల్స్

అరబిందో ఫార్మా ఫౌండేషన్ కిచెన్ కు విద్యాలోకం ప్రశంసలు

8 లో..



## అధికారులు నిర్లక్ష్యం వల్ల
## పెట్రేగిపోతున్న
# మట్టి మాఫియా

• దూర ప్రాంతాలకు ఇటుక బట్టీలకు అక్రమమట్టిని తరలించవచ్చ
• అనుమతులు ఉన్నాయ్ అంటున్న అధికారులు

గోకవరం, ఏప్రిల్ 28 ప్రభాత వార్త : గోకవరం మండలంలో అక్రమమట్టి మాఫియా పెట్రేగిపోతున్నారు మండలం లో ఉన్న అచ్యుతాపురం వీర్లంకపల్లి రాజు చెరువులో అక్రమట్టి తవ్వకాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి ఎవరి అండదండలను చూసి చలరేగిపోతున్నారనేది తెలియాల్సి ఉంది. అనుమతులు ఉన్నాయంటూ రైతులు సాగు చేసుకునే చెరువులు

⏭ తరువాయి 6లో..





## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులుగా
# గంధం సునీత

మర్యాదపూర్వకంగా కలిసిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవి లత

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులుగా గంధం సునీత నియమితులయ్యారు. ఈమెను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవి లత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయమూర్తి క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె మాధవి లత పుష్పగుచ్చాలు అందజేశారు. కలెక్టర్ తో పాటు కలిసిన వారిలో జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కే దినేష్ కుమార్ ఉన్నారు.

## ప్రకృతి విపత్తులను
## ఎదుర్కొనేందుకు యంత్రాంగం
# సన్నద్ధం కావాలి

• కలెక్టర్ శుక్లా



అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : ప్రకృతి విపత్తులను, గోదావరి వరదల నివారణ చర్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో గోదావరి వరదలు, ప్రకృతి వైపరీత్యాలపై సైక్లోన్ మెడిగేషన్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాకు సముద్రతీర ప్రాంతం ఎక్కువగా ఉన్నందున తుఫాను తాకిడి ఉంటుందని గత అనుభవాన్ని జోడించి మెరుగైన ముందస్తు కార్యాచరణ ప్రణాళి కలతో సిద్ధం కావాలని సూచించారు. గోదావరి వరదలు పొంచి ఉన్న గ్రామాలకు మండలాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు పారిశు ధ్ద్యం, అంటువ్యాధులు ప్రభల కుండా పరిసరాల పరిశుభ్రత కోసం బ్లీచింగ్, తాగునీరు సరఫరా జనరేటర్లు ఏర్పాటు తదితర పనులను ముందుగానే ఏర్పాటు చేసుకోవలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు గ్రామాలలో ప్రకృతి వైపరీత్యాలను వరదలను ఏ విధంగా ఎదుర్కొనాలో ప్రజలు ప్రాథమికంగా అవగాహనతో తనను తాను ఏ విధంగా కాపాడు కోవాలో అన్న ధైర్యాన్ని నింపాలన్నా రు.

- తరువాయి 7లో..

## వైభవంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

మంత్రోచ్చారణ నడుమ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు గోవింద మాలాధారణ గావించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పాత సంచుల వర్తక సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు ప్రతి సంవత్సరం శ్రీవారి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు సూర్యప్రభ వాహనం, గరుడ వాహన సేవ వంటి వివిధ వాహన సేవలతో పాటు స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ పాత సంచులు వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అధికారులు నిర్లక్ష్యం వల్ల పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

సైతం మింగేస్తున్నారు పట్టించుకోవాల్సిన అధికారులు అనుమతులు ఉన్నాయంటూ చేతులు దులిపేస్తున్నారు అక్రమ మట్టి తవ్వకాలపై అటు రైతులు ఆందోళన చేపట్టారు జిల్లా అధికారికి ఫిర్యాదు చేసిన రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరి పై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు వాటాలు కుదుర్చుకుని అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అని గట్టిగానే విమర్శలు వినిపిస్తున్నాయి కొండలు సైతం పిండిని చేసేస్తున్నారని ప్రకృతి పర్యవనాన్ని కాపాడవలసిన అడవి శాఖ అధికారులు కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నత అధికారులు దృష్టి పెడితేనే ఈ మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యొచ్చని రైతులు స్థానికులు వాపోతున్నారు.. ఏది ఏమైనా అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాల్సిన పరిస్థితి మండలంలో నెలకొంది..

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

ఇప్పటికే రాష్ట్ర విపత్తుల స్పందన సంస్థ గత నెల రోజులుగా క్షేత్రస్థాయిలో తీర ప్రాంతం వెంబడి ముంపు సందర్భాలలో ఏ విధమైన రక్షణ చర్యలు చేపట్టాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వచ్చేవారం డివిజన్ మండల స్థాయిలలో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జలవనుల శాఖ ముందస్తుగా గోదావరి వరదల హెచ్చరికలను జారీ చేస్తుందని ఆ ప్రకారం ముంపు బారిన పడే గ్రామాలలో పునరావస కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంద న్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ లు సమన్వయంతో ముంపు బారిన పడే గ్రామాలలో వృద్ధులను గర్భిణీలను గుర్తించి ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుందని కలెక్టర్ శుక్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు .

## దుర్గా మీనాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శంఖవరం, ఏప్రిల్ 28 , ప్రభాత వార్త** : భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలోని సీతయ్యమ్మ పేట పంచాయితీ పరిధిలోగల దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలోవైశాఖ బహుళ అష్టమి శుక్రవారం కలిసి రావడంతో ఆలయంలో ఆలయ పూజారి సతీష్ కుమార్ శర్మ అమ్మవారిని విశేషంగా అలంకరించి దుర్గాష్టకంతో కుంకుమ పూజ నిర్వహించారు. కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ వజ్ర కూటం సర్పంచ్ సకురు గుర్రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## దివ్యాంగుడికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేత

**జగ్గంపేట ఏప్రిల్ 28 ప్రభాతవార్త** : జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన గునిపల్లి లచ్చన్నకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రూ. లక్ష 20 వేలు విలువచేసే మూడు చక్రాల ఎలక్ట్రానిక్ మోటార్ సైకిల్ అందజేశారు. ఫిబ్రవరి 16 న చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసినప్పుడు కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కి ఫోన్ చేసి మా గ్రామంలో ఒక దివ్యంగుడు నడవలేని దీనస్థితిలో ఉన్నాడని చెప్పారు. . వెంటనే స్పందించిన నెహ్రూ మరుసటి రోజు కాట్రావులపల్లి గ్రామం మీదుగా చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు వెళ్తారు అక్కడకు తీసుకురా అని అన్నారు. చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు వెళుతున్న సమయంలో కాట్రావులపల్లి సెంటర్లో చంద్రబాబుకు జ్యోతుల నెహ్రూ, ముసిరెడ్డి నాగేశ్వరరావు దివ్యాంగుడు గునిపల్లి లచ్చన్న గురించి చంద్రబాబుకు తెలియజేయడం చంద్రబాబు వెంటనే స్పందించి రెండు నెలలు సమయంలోనే బండి అందించడంతో దివ్యాంగుడు లచ్చన్న ఆనందానికి అవధులు లేవు.



## ఇందిరమ్మ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు పంపిణీ : హోంమంత్రి తానేటి వనిత

సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో ప్రజలు ఇంటి పట్టాలు ఒరిజనల్స్ లేక తీవ్రఇబ్బందులు పడేవారని, ఇకపై ఆ కష్టాలకు చెక్ పెడుతూ అర్హులైన అందరికీ వారి పేరు మీదన ఇంటి పట్టాలను అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని పన్నెండేళ్ల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించగలిగామన్న ఆనందం ఉందని, దీనికి కారణం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జీవో నెంబర్ 253ని ఫిబ్రవరి-2023లో జీవో నెంబర్ 60 గా మార్చడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. కేవలం 10 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపామని వక్తలు చెప్పారు కానీ వాస్తవానికి ఇది దీర్ఘకాలిక సమస్య అని తెలిపారు. సాధారణంగా ఇంటి స్థలాలకు పట్టాలు ఇస్తామని, కానీ కాలనీ ఇళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం వెనుక ప్రభుత్వం కృషి ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి ఫిబ్రవరి-2023లో జీవో నెంబర్ 60 ఇవ్వడం ద్వారా చిరకాల కల నెరవేరిందన్నారు. జీవో వచ్చిన తర్వాత త్వరితగతిన ఇళ్ల పట్టాలు అందించడానికి వాలంటీర్ల వ్యవస్థ, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఉందన్నారు. మన అవసరాలు తెలుసుకుని మన ఇంటి ముంగిటే సేవలు అందించడం రాష్ట్రంలోని సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పుడు అందించే పట్టాతో ఇంటిపై బ్యాంకు లోన్ సదుపాయం పొందవచ్చని, కానీ అమ్ముకోవాలంటే 10 సంవత్సరాల తర్వాతనే సాధ్యమని హోంమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ . రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పించారు. పట్టాలు పంపిణీ చేసిన అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల గెలిచిన ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్సీ శివ రామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మత్స్యకారులకు బాసటగా జనసేన

చైర్మన్ నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వేట విరామ సమయంలో ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి పదివేల రూపాయలు పరిహారంగా ఇస్తుందని అది సరిపోదని అలాగే అర్హులైన వారికి అనేక నిబంధనలు పెట్టి చాలా మందిని తొలగిస్తోందన్నారు. ఇళ్లకు 350 విద్యుత్ యూనిట్లు దాటినా, 110 చదరపు గజాలు ఇల్లు, లక్ష ఇరవై వేల రూపాయల ఆదాయం ఉంటే వారికి ఇవ్వకుండా అసంబద్ధత నిబంధనలతో వారికి పరిహారం ఇవ్వడం లేదన్నారు ప్రస్తుతం కాకినాడ నగరంలో ఏనాడో ప్రభుత్వం అందించే గృహాల్లో చాలామంది మత్స్యకార కుటుంబాల వారు తలదాచుకుంటున్నారని వారికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సముద్రంలో వేటకు వెళ్ళిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే అతను మృతదేహం దొరికితేనే పరిహారం ఇస్తామని సూచించే నిబంధన తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారులకు మేలు చేసేలా జీవోలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మత్స్యకారులను ప్రభుత్వం తప్పుడు లెక్కలను చెబుతోందని దాన్ని సరి చేయాలన్నారు. కాకినాడ కుంభాభిషేకం రేవులో సముద్రం పై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దీన్ని అడ్డుకుంటామని మనోహర్ భరోసా కల్పించారు. సీఎం జగన్ అవగాహన లేని విధానాల వల్ల అన్ని వృత్తుల వారు అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నారని ఆయన చెప్పారు. అంతకుముందు జనసేన పార్టీ మత్స్యకార విభాగం అధ్యక్షుడు బొమ్మిడి నాయకర్ జనసేన ఆశయాలను, అధినేత పవన్ కళ్యాణ్ విధానాలను వివరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని మత్స్యశాఖ జేడి కార్యాలయంలో అందించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముత్తా శశిధర్, పంతం నానాజీ, కందుల దుర్గేష్, తుమ్మల బాబు, మాకినీడి శేషకుమారి, వరుపుల తమ్మయ్య బాబు, వేగుళ్ల లీలా కృష్ణ, సంగిశెట్టి అశోక్, కడలి ఈశ్వరి, సుంకర కృష్ణవేణి, బొంతు రాజేశ్వరరావు, డిఎంఆర్ శేఖర్, టీవీ రామారావు, పోలిశెట్టి చంద్రశేఖర్, రెడ్డి అప్పలనాయుడు, పితాని బాలకృష్ణ బద్దిరెడ్డి రాము, శెట్టిబత్తుల రాజబాబు, పాఠంశెట్టి సూర్యచంద్ర, బండారు శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ, మేకా విశ్వనాథ్, తుమ్మల చందు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనతోనే మత్స్యకారులకు న్యాయం జరుగుతుంది

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)** : పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడితేనే మత్స్యకారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని విష్ణు హాస్పిటల్ అధినేత, జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ అన్నారు. మత్స్యకారుల సమస్యలపై జనసేన పి ఏ సి సభ్యులు నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో కాకినాడ మత్స్యశాఖ అధికారులకు వినతి పత్రం అందజేయడానికి శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి కంబాల దాసు, జనసైనికులతో కలిసి ఎండపల్లి జంక్షన్ వద్ద నుండి మోటార్ సైకిల్ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మత్స్యకారుల సమస్యలు పెరిగిపోతూనే ఉన్నాయి. వారి సమస్యల పట్ల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించినప్పటి నుంచి అండగా ఉన్నారు. ప్రస్తుత వైయస్సార్ సీపీ ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమవుతుంది. రెండు నెలలకు కలిపి భృతి రూ.10వేలు నుంచి 30వేలకు, నెలకు 3వందల లీటర్ల ఆయిల్ సబ్సిడీని 3000 లీటర్లకు పెంచాలని



డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉప్పాడ నుండి కొనపాపపేట వరకు తీర ప్రాంతం నిత్యం కోతకు గురై మత్స్యకారులు నిరాశ్రయులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రక్షణ గోడ నిర్మించి మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకుడు పల్లెటి బాపన్న దొర, వంకా కొండబాబు, సోదే రవికిరణ్, వెన్నపల్లి రాజు,మానేపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.

## వైదిక ధర్మ రక్షణతో లోక కళ్యాణం..

**అంబాజీపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** : వైదిక ధర్మ రక్షణకు నిరంతరం వేదాధ్యయనం గావించాలని అన్నవరం దేవస్థాన వేద పండితులు ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్య ఘనాపాఠీ, చింతా చలపతి శర్మ లు చెప్పారు. శ్రీ గోదావరి మండల వేద శాస్త్ర ప్రవర్ధక సభా చారిటబుల్ ట్రస్ట్ 72వ వార్షికోత్సవం లో భాగంగా తొండవరంలో వేద పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులకు వేదం, స్మార్త తదితర విభాగాలలో నిర్వహిస్తున్నట్లు వేద పరీక్షల పర్యవేక్షకుడు ఆకెళ్ల సూర్యనారాయణ అవధాని (మేఘనాథ్ )తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైదిక ధర్మ రక్షణతో లోక కళ్యాణం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు ఇతర జిల్లాల నుండి



సుమారు 250 మంది వేద విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం జరిగే వేద సభలో సర్టిఫికేట్లు పంపిణీ చేస్తామన్నారు. తొలుత విద్యారణ్య స్వామి జయంతి సందర్భంగా వేద ఘోషతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా తొండేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సమేత కేశవ స్వామి ఆలయాల ప్రదక్షణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంపరాల ఎస్.ఎన్.మూర్తి, వెంపరాల దీక్షితుల శ్రీనివాస్, గ్రామస్థులు మట్టిపల్లి నగేష్ శర్మ, లంక శ్రీరామ్, వంకా నారాయణ, ఆకెళ్ల ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

**సీతానగరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త** : సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్సై శుభశేకర్ , హెడ్ కానిస్టేబుల్ లావ కుమార్ లు సస్పెండ్ కావడంతో సీతానగరం పోలీస్ స్టేషన్ మరోసారి వార్తల్లోకి ఎక్కింది. విధి నిర్వహణలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏజెన్సీ గ్రామం రామన్నపాలెం నుండి ముగ్గురు వ్యక్తులు వీరబాబు, నారాయణ, పండు అనువారు 50 లీటర్లకు పైగా నాటుసారా రవాణా చేస్తూ సీతానగరం పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటనలో నిందితులుగా ఉన్న




ముగ్గురిలో ఒకరిపై మాత్రమే కేసు నమోదు చేసి మిగిలిన వారిని వారి వాహనాలను పట్టుకోలేదు అనే ఆరోపణలపై శాఖా పరమైన విచారణ చేపట్టారు. దీంతో ఎస్ఐ శుభ శేఖర్ ను సస్పెండ్ చేయడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లోవ కుమారుని కూడా ఈ కేసులో జరిగిన కారణాలు నేపథ్యంలో ఇరువురిని సస్పెండ్ చేశారు సీతానగరం పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న కొన్ని సంఘటనలపై సిబ్బంది లోను అభిప్రాయ బేధాలు ఏర్పడడం, క్రమశిక్షణ లోపించిందనే అభిప్రాయం కూడా వ్యక్తమౌతుంది.

## ఆదిత్యలో ప్రతిభ స్టూడెంట్స్ క్లబ్

**గండేపల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)**: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగం స్టూడెంట్స్ క్లబ్ ప్రతిభ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.ఐ.టి. ఏ.పి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. ఎ. కృష్ణ చైతన్య విచ్చేసి "ప్రతిభ క్లబ్" ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. ఎ. కృష్ణ చైతన్య వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ అండ్ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అనే అంశం పై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ప్రిన్సిపాల్. డా. ఆదిరెడ్డి రమేష్, డీన్ డా. పి.వి.రవి కుమార్ , విభాగాధిపతి డా. జి. రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ క్లబ్ వలన విద్యార్థుల సృజనాత్మక %డ% ఇంటెలిజెన్స్, నాయకత్వ లక్షణాలు పెరిగి కొత్త కొత్త ప్రయోగాలు చేయగలుగుతారని ముఖ్య అతిథి డా. ఎ. కృష్ణ చైతన్య తెలిపారు.



## పాలక వర్గం లను నియమించండి

**బిక్కవోలు ప్రభాత వార్త ఏప్రిల్ 28** : బిక్కవోలు మండలం బలభద్రపురం లోని దేవస్థానం లకు పాలక వర్గం నియామకం ఇంతవరకు జరుగక పోవడం పై భక్తులు విస్మయం పొందుతున్నారు. గ్రామంలో వేణు గోపాల స్వామి, ఉమా రామ లింగేశ్వర స్వామి, గుబ్బలమ్మ ఆలయాలు కలవు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కు చెందిన ఈ ఆలయం లకు అభివృద్ధి సలహాల కోసం భక్తుల నుండి పాలక వర్గం లను దేవాదాయ శాఖ నామినేట్ చేస్తుంది. స్థానిక ఎమ్మెల్యే సిపార్సులు మేరకు ఈ నియామకాలు ఉంటాయి. సాధారణంగా అధికార పార్టీ తన కార్యకర్తలు లో రాజకీయ నిరుద్యోగం తగ్గించుకోవడానికి ఈ నియామకాలు చేపడతారు. పార్టీ కోసం శ్రమించి ప్రజల నుండి నెగ్గే పరిస్థితి లేని కార్యకర్తల ను ఈ పదవులకు ఎంపిక చేస్తూ వుంటారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి చాలా కాలం గడచినా ఎందుకనో ఈ పాలక వర్గాలను నియమించలేదు. గ్రామం లోని దేవాలయం లకు వందల ఏళ్ళ చరిత్ర వున్నా వంశ పారంపర్య ధర్మకర్త లు లేరు. ప్రభుత్వం స్వాధీనం తరువాత దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నే అన్ని కార్యక్రమం లు జరుపబడుతున్నాయి. ఇకనైనా హైందవ మత సంప్రదాయం లను గౌరవించే వ్యక్తులతో ట్రస్ట్ బోర్డు నియామకం చేపట్టి ఆలయ అభివృద్ధి కి సహకరించ వలసింది గా భక్తులు కోరుతున్నారు.

## మే 8న నిర్వహించే మత్స్యకార గర్జన విజయవంతం చేయాలి



**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)**: మే 8వ తేదీన మండలంలోని ఉప్పాడ లో నిర్వహించే మత్స్యకార గర్జనను విజయవంతం చేయాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కోరారు. మండలంలోని ఉప్పాడ లో నిర్వహించే ఈ గర్జనపై కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, తుని టిడిపి ఇన్చార్జి యనమల కృష్ణుడు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర హాజరవుతారన్నారు. ఈ గర్జనలో నాలుగు నియోజకవర్గాల మత్స్యకారులు హాజరవుతారన్నారు. బల్క్ డ్రగ్ పరిశ్రమ కారణంగా మత్స్య సంపద నశించడంతోపాటు మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతారన్నారు. మత్స్యకారులను ఆదుకోవడానికి పార్టీ పరంగా భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిల్లి సత్యనారాయణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజమ్మ తల్లి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన

**జగ్గంపేట ఏప్రిల్ 28 ప్రభాతవార్త** : స్థానిక సంత మార్కెట్లో వేంచేసి ఉన్న రాజమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సంబరాధనలో 3 వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ రాజమ్మ తల్లి అమ్మవారి 19వ జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించామని మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో బాణసంచా కాల్పులతో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



### మంత్రి, ఎమ్మెల్సీ లను కలిసిన

# కైకలూరు ఎమ్మెల్సీ రమణ



**అమలాపురం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నూతన ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ కైకలూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే శుక్రవారం అమలాపురం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ను మంత్రి క్యాంపు కార్యాలయంలోను, స్టానిక శెట్టిబలిజ గ్రంధాలయం నందు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట రమణ ను అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమం లో తుని నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకుడు చెల్లుబోయన శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, నగబేరి కృష్ణమూర్తి కడలి మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు



**పి.గన్నవరం ఏప్రిల్ 28 (ప్రభాతవార్త )** గోదావరి అక్విడెక్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయి బాబా వారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఆలయ అర్చకులు వివిధ రకాల పుష్పాలతో సాయిబాబా వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్త దంపతులు బాబా వారి ఆలయ సన్నిధిలో హెూమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్ఎఫ్ఐ మోడల్ పరీక్షా పోస్టర్ ఆవిష్కరణ



**అమలాపురం,ఏప్రిల్28 ,ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలునిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 28వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు ఆన్లైన్,ఆఫ్లైన్ మోడల్ ఎంసెట్ 2023 పరీక్షను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది తలపెట్టిన ఎస్ఎఫ్ఐను అభినందిస్తూ ఈ మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలు విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకొని తమ ప్రతిభను లెక్కించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గుంజ మదన్,కో కన్వీనర్ బి.గౌతమ్,నాయకులు కె.శంకర్, కన్వినింగ్ కమిటీ నెంబర్ టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత న్యాయ సహాయకులు ఎంపిక

**అమలాపురం,ఏప్రిల్28,ప్రభాతవార్త :** మండల న్యాధికార సంస్థ కొత్తగా ఉచిత సహాయక న్యావాదులను ప్రకటిచింది.వికెఎస్ భాస్కర్ శాస్త్రి, ఎస్ అమీద్ భాషా,ఆర్ ఎస్తర్ రాణి,కెవివి శ్రీనివాసరావు,జిబి రవితేజ లను ఎంపిక చేశారు. వీరు న్యాకేంద్రానికి వచ్చే కక్షిదారులకు ఉచిత న్యాసహాయానికి అర్హులు అయినవార్కి వీర్ లో నుంచి ఒకరిని న్యాసహాయానికి నియమిస్తారు. హై కోర్ట్ పరిధి లోని రాష్ట్ర న్యాధికార సంస్థ ఈ ఎంపిక ని విడుదల చేసింది.

## గొలుసు అపహరణ పై కేసు నమోదు

**మామిడికుదురు.ఏప్రిల్28 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి లంక గ్రామంలో మహిళ మెడలోని గొలుసు అపహరణకు గురైన విషయం పై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు నగరం ఎస్.ఐ.షేక్ జానీబాషా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాశర్లపూడి లంక గ్రామానికి చెందిన మేడిద వరలక్ష్మి భర్త సూర్యనారాయణతోకలసి మోటారు సైకిల్ పై వెళుతుండగా శివాలయం సమీపంలో వెనుకనుండి వేరే మోటారు సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తన మెడలోని రెండు కాసుల బంగారపు బొందు లాక్కుని వెళ్లిపోయారని వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## పెద్దాపురం డి.ఎస్.పిగా లతా కుమారి బాధ్యతలు




**పెద్దాపురం(గండేపల్లి) ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):** పెద్దాపురం డిఎస్పీగా కే లతాకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లోనూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ సేవలు అందిస్తామన్నారు.ఇందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

### అర్హత ఉన్న ప్రతివాక్కరికి

# ప్రభుత్వ పథకం అందవలసిందే..!

### కొత్తపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



**ఆలమూరు ఏప్రిల్ 28, ప్రభాత వార్త:** కులం చూడం మతం చూడం.. పార్టీ చూడం.. అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి మనసా.. వాచా.. పదేపదే చెబుతున్నారు. నాలుగేళ్ల పాలనలో అక్షర సత్యాలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం తమ పార్టీ వారికి పథకాలన్నీ కట్టపెట్టుకున్న వైనం చూసారు. జగన్ పాలనలో పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, జన రంజకంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముడులంక సచివాలయం-1లో రెండవ రోజున ఆలమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, ఆ గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చెముడులంక సెంటర్లో గల శ్రీ ధనలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. చెముడులంక సచివాలయం-1లో 5 సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.6.88 కోట్లతో నిర్మాణాలు, నవరత్నాల్లో భాగంగా 16 పథకాలకు సంబంధించి రూ.6.38 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల మాట్లాడుతూ వైయస్ జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలతో పాటు సమాజంలో అభివృద్ధిని చేసి చూపారని అన్నారు. పథకాల అమలులో ప్రతి ఒక్కరి సంతృప్తిస్థాయి పెరగడం జగనన్న పాలనకు నిదర్శనం అన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు సకాలంలో నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ఆనందాన్ని కలిగిస్తుందని లబ్ధిదారులు చెప్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అలాగే చెముడులంకలో పొగాకు వ్యాపార సంస్థలు విరివిగా ఉండడంతో వారికి ప్రభుత్వం తరపునుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చిర్లకు అడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులుతో స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, దొండపాటి వెంకటేశ్వరరావు (బులిరెడ్డి), డాక్టర్ చల్లా ప్రభాకర రావు, దూలం రామలింగేశ్వరరావు, దూలం సత్తిబాబు, యనమదల నాగేశ్వరరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, అడబాల వీర్రాజు, చెల్లుబోయిన శ్రీనివాసు, దొండపాటి చంటి, బుడ్డిగ వీరవెంకట్రావు, దొండపాటి శ్రీను, రాయుడు వెంకటేష్, సుంకర శ్రీనివాసులు, మోటూరి సురేష్, తమ్మన హరిహర కుమార్, అడబాల వెంకట్రావు, మద్దిరెడ్డి వెంకన్న బాబు, సుంకర కామరాజు, పితాని రాంబాబు, ఎంపీడీవో జాన్ లింకన్, తాసిల్దార్ ఐపీ శెట్టి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పోసమ్మ, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ జేజిబాబు, ఏవో సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, ఏపిఎం దనరాజు, పంచాయతీ కార్యదర్శి యు రేణుక, పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

### నేటి నుండి మదనగోపాలుని

# ఆలయ పునః ప్రతిష్ట మహెూత్సవాలు

### వైఖానస ఆగమ విధానంలో పాంచాహ్నిక దీక్షతో ప్రారంభం



**అనపర్తి , ఏప్రిల్ 28 , ప్రభాత వార్త :** మండల పరిధిలో గల పొలమూరు లో జీర్ణోద్ధరణ గావించిన రుక్మిణి సత్యభామా సమేత మదనగోపాలస్వామి ఆలయ పునః ప్రతిష్ట మహెూత్సవాలు ఈనెల 29 నుండి ప్రారంభం కానున్నాయని ఉప సర్పంచ్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి సూరారెడ్డి తెలిపారు. శుక్రవారం పొలమూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చొరవతో దేవాదాయశాఖ అధీనంలో గల ఈ ఆలయ పునః నిర్మాణానికి దేవాదాయశాఖ నుండి నిధులు మంజూరు కాగా దానికి తోడు భక్తులు, దాతలు సహకారంతో ఏడాది కాలం లోపే ఆలయ పునః నిర్మాణం పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా 29 వ తేదీ శనివారం తిరుపతి కి చెందిన వేద పండితులచే వైఖానస ఆగమ విధానంలో యాగశాల ప్రవేశం, హెూమ కార్యక్రమాలు, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ స్వామి గ్రామోత్సవం , 30 వ తేదీ నుండి మే 2 వరకు విశేష ప్రతిష్ట, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరుగుతాయని సూరారెడ్డి తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, మరొక ఎనిమిది దంపతులు ప్రతిష్ట కర్తలుగా వ్యవహరిస్తున్నారని, మే 3 న ఉదయం 7. 18 నిమిషాలకు రుక్మిణి సత్యభామా సమేత మదనగోపాలస్వామి ప్రతిష్ట జరుగనున్నట్టు అయన తెలిపారు. అదేరోజు మహా అన్నప్రసాద వితరణ, సాయంత్రం శాంతికర కళ్యాణం జరుగుతుందని దీనికి గాను ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అనపర్తి మండల జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ తమలంపూడి వీరయ్యమ్మ ఆదిరెడ్డి తేదితరులు పాల్గొన్నారు.

### అపర అన్నపూర్ణ డొక్కా

# సీతమ్మ స్ఫూర్తి ప్రదాత : నాని రాజు



**అమలాపురం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ తల్లి పేరు తలవగానే ఆంధ్రుల సేవాగుణం గౌరవ మర్యాదలు మానవతా హృదయం ప్రపంచ దేశాలకు ఏ విధంగా తెలిశాయో అర్థం అవుతుందని, కులమతాలకు అతీతంగా ఆకలి అన్న వారందరికీ కడుపు నింపిన కాశీ అన్నపూర్ణ దేవి ప్రతిరూపంగా డొక్కా సీతమ్మ తల్లీ అని, ఆమె భారతీయత, ఆమె తెలుగు వారి ఆడపడుచు కావటం మన కోనసీమ మహిళా రత్నం కావడం మనందరికీ గర్వకారణం అని నాని రాజు ప్రశంసించారు.సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు అన్నారు. శుక్రవారం స్టానిక సాయి సంజీవని ఆసుపత్రి ఆడిటోరియంలో డొక్కా సీతమ్మ తల్లి సీతమ్మ చిత్రపటానికి నాని రాజు, తేతల సత్యనారాయణ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ కవి నల్లా నరసింహమూర్తి రచించిన డొక్కా సీతమ్మ తల్లి వచన కావ్యం ద్వితీయ ముద్రణ ను నాని రాజు ఆవిష్కరించారు. తల్లి లేని ఇద్దరు విద్యార్థినులు మన్నే ప్రమీల, మన్నే సత్య హర్షితలకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చడానికి ,వారు భవిష్యత్తులో ఉన్నతచదువుకోవడానికి నగదును పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ పాస్ పుస్తకాల ద్వారా విద్యార్థినులకు అంతర్జాతీయ వాకర్స్ ఏరియా వన్ కో-ఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి, సర్ సివి రామన్ పబ్లిక్ స్కూల్ అధినేత రవణం వేణుగోపాలరావు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు ,బి.వి.వి. సత్యనారాయణ అందజేశారు . అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ మద్దుల వెంకటేశ్వరరావు, అరిగెల బలరామమూర్తి , బివివి, నల్లా నరసింహమూర్తి, కడలి సత్యనారాయణ, వి.మల్లేశ్వరరావు కవితా గానం చేశారు.

## క్రీడల అభివృద్ధికి సహకారం : కార్యదర్శి వంటెద్దు



**అమలాపురం, ఏప్రిల్28,ప్రభాతవార్త :** విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ టీం క్రీడాకారులు అత్యంత ప్రతిభను చాటి 22మెడల్స్ ను గెలుచుకుని 32 పాయింట్లుతో టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ 4వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈఘనత సాధించిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు,సీఎం కప్ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అమలాపురం నుంచి ఎంపికైన పి. వందన,బి.యశ్వంత్ లకు కోచ్ ఎంవి సముద్రం,మేనేజర్ వి.నరేష్ లను పవర్ లిఫ్టింగ్ అభినందన కార్యక్రమంను నిర్వహించారు. ప్రెసిడెంట్ ఎనుముల కృష్ణ పద్మరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్నాయుడు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి మా వంతు సహకారంగా అసోసియేషన్ నుంచి క్రీడాకారులకు ప్రోత్సాకాలను అందిస్తామని ప్రకటిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విజేతలందరిని సత్కరించారు. ఇందులో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నగబేరి కృష్ణమూర్తి,ప్రతినిధులు ముంగర ప్రసాద్,గంగుమల్ల దొరబాబు,చిక్కం రాజబాబు, ముత్తాబత్తుల రమణ,చికురుమల్లి కిరణ్ కుమార్,పాస్టర్ బెనర్జీ, బి.అప్పన్న,జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు,క్రీడాకారులు పాల్గొన్నారు.




# రహదారి భద్రత రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సూచనలు తో అమలాపురం పట్టణ ఇన్స్పెక్టర్ దుర్గా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రత రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు ను శుక్రవారం నిర్వహించారు. అమలాపురం పట్టణంలో ఈదరపల్లి బ్రిడ్జి దగ్గర ఉన్న లారీ యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సదస్సు లో లారీ యూనియన్ అధ్యక్షుడు నల్లా రాంబాబు, కార్యవర్గం, పట్టణ ఆటో యూనియన్ కార్యవర్గంతో పాటు పలువురు పాల్గొన్నారు. అమలాపురం పట్టణ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ రూల్స్, దూర ప్రయణములలో ఫేస్ వాష్ ముఖ్యమని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, కేబిన్ సిట్టింగ్, ఆటో ఫ్రంట్ సిట్టింగ్ మొదలగు రూల్స్ గురించి వారికి ఉదాహరణలతో వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. అదే విధంగా పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ పీఎస్ వీఎస్ పిహెచ్ బి రాజు, ఏఎస్సై విక్రంసేన్, హెచ్ సి ఆనంద్, లారీ యూనియన్ ప్రెసిడెంట్ నల్లా రాంబాబు వార్ని ఉద్దేశించి ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.

## డ్రైవింగ్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోండి



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త):** ఏపీఎస్ఆర్టీసీ ద్వారా అమలాపురం డిపోలో నిర్వహిస్తున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ ను అర్హులైన అభ్యర్థులందరు సద్వినియోగం చేసుకోవాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవికుమార్ సూచించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమానికి ఎంవిఐ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం హెవీ డ్రైవింగ్ స్కూల్ పై శిక్షణ ఇస్తుందన్నారు. ఇప్పటికే ఆరు బ్యాచ్ లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందించడం జరిగిందన్నారు. ఏడవ బ్యాచ్ మే రెండవ వారంలో ప్రారంభం అవుతుందని, అర్హులైన అభ్యర్థులంతా ఈ డ్రైవింగ్ స్కూల్లో చేరి శిక్షణ పొంది అందుకు సంబంధించిన సర్టిఫికెట్స్ పొందాలని కోరారు. అనంతరం 32 రోజులు పాటు శిక్షణ పొంది ఆ శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ మేనేజర్ ప్రతిమ కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ జిఆర్ఎల్ దేవి, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ ఎండి రజాక్, సెక్యూరిటీ ఎస్సై రామారావు, ఓపిఆర్ఎస్ సూపర్వైజర్ ఐ వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల అన్నపూర్ణ



**పి గన్నవరం ఏప్రిల్ 28 (ప్రభాతవార్త )** మండలం నిస్వార్థ సేవకురాలు ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. ఈ మేరకు పి.గన్నవరంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ విగ్రహానికి మానేపల్లి అయ్యాజీ వేమా పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం బిజెపి మండల ఉపాధ్యక్షుడు తిక్క సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ చీకరమిల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డాల వెంకటేశ్వరరావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు గొల్లకోటి సూర్యనారాయణ , యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పేరాబత్తుల మణికంఠ, యువ మోర్చా మండల కార్యదర్శి తిక్క నాగభూషణం, అడబాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గోగు పదవి విరమణ



**యానాం ఏప్రిల్ 28,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా సేవలందించిన గోగు వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం ఆయనను పలువురు ఘనంగా సత్కరించారు.వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి రవిశంకర్, కాశీ సత్యనారాయణ, సాధనాలు బాబు, అద్దంకి మోహన్ ,ఉందుర్తి శ్రీనివాస్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.



## షీలాది స్కూల్ ఆవరణ లో

# గ్రాడ్యుయేషన్ డే

**కోరుకొండ ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)** కోరుకొండల ప్రధాన కేంద్రంలో ఉన్న షీలాది స్కూల్లో ఆవరణలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించామని స్కూల్ నిర్వహకులు డైరెక్టర్ జిఎల్ పద్మావతి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారన్నారు.విద్యతోపాటు వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు, వివిధ టాలెంట్ టెస్టుల్లో స్టేట్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు మెమెంటో లు,కప్ లు సర్టిఫికెట్స్ అందజేశారు.



## రాజారపు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాపు సద్భావన సంఘం

**కాకినాడ రూరల్,ఏప్రిల్28(ప్రభాతవార్త:** గణపతి ఇనిస్ట్యూట్ డైరెక్టర్ రాజారపు ఉమామహేష్ తండ్రి రాజారపు వెంకటేశ్వర్లు ( 78) ఇటీవల గుండెపోటుతో మరణించారు. స్థానిక ఈశ్వర్ నగర్ లో రాజారపు కుటుంబ సభ్యులను ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాసు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళు లర్పించారు . రాజారపు వెంకటేశ్వర్లు సతీమణి రాజారపు సత్యవతి కుమారులు రాజారపు సుబ్రహ్మణ్యేష్, రాజారపు వెంకటరమణ,( చిన్నారి) రాజారపు ఉమా మహేష్ లను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట కాపు సద్భావన సంఘ ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, అడబాల సత్యనారాయణ, బిందాన సురేష్, రెడ్నం రాజా కాపు సద్భావన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి పనులు వేగవంతం చేయండి

### - శాసనసభ్యులు జక్కంపూడి



**సీతానగరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కాతేరు నుంచి సీతానగరం వరకు చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అధికారులు ఆదేశించారు. శుక్రవారం రహదారులు భావనాల శాఖ అధికారులతో రహదారి విస్తరణ పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ రహదారి నిర్మాణం సందర్భంగా భవిష్యత్తులో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన నిర్మాణం చేపట్టాలని అన్నారు. సిమెంట్ రోడ్లు డ్రైయిన్ల నిర్మాణం ప్రణాళిక బద్ధంగా సాగుతున్నాయని విద్యుత్ స్తంభాలు తొలగించేందుకు రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించానన్నారు. రానున్న ఈ వర్షాకాలం దృష్ట్యా గతంలో మాదిరి వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం అయినది అన్నారు. రహదారి నిర్మాణంలో ఎక్కడ ఏ విధమైన నాణ్యత లోపం ఉండకూడదని అందుకోసం ప్రతిష్టమైన పనులను వేగవంతంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ మధుసూదన్ రావు, విశ్వతేజ కన్స్ట్రక్షన్స్ ఎంవి సత్యనారాయణ ఆర్ అండ్ బి ఏ ఈ వీరన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**యానాం ఏప్రిల్ 28,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం కనకాలపేట అంగన్వాడి సెంటర్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని మహిళా సంఘం అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి డిమాండ్ చేశారు.ఈ మేరకు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు తరగతి గదిలోనే స్టోర్ రూమ్, కిచెన్, తదితర పరికరాలు ఉండటంవల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వేర్వేరు రూములు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం పిల్లలకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆమె రుచి చూసి పరిశీలించారు.



## నాలుగున్నర నెలల్లో

# ఐదు లక్షల బ్రేక్ ఫాస్ట్ మీల్స్

### అరబిందో ఫార్మా ఫౌండేషన్ కిచెన్ కు విద్యాలోకం ప్రశంసలు



**శంఖవరం(తొండంగి)ఏప్రిల్28,ప్రభాతవార్త :** తొండంగి మండలం పెరుమాళ్లపురంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కిచెన్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్ల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. గతేడాది డిసెంబర్ 15న ప్రారంభమైన ఈ కిచెన్ గత నాలుగున్నర నెలల కాలంలోనే 5 లక్షల బ్రేక్ ఫాస్ట్ మీల్స్ ను విద్యార్థులకు అందజేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కాకినాడ సెజ్ ప్రాంతంలో విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరా వంటి రంగాల్లో అరబిందో ఫార్మా ఫౌండేషన్ పలు ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అందులో భాగంగా హరేకృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వహణ భాగస్వామిగా అత్యాధునికమైన సెంట్రలైజ్డ్ కిచెన్ను పెరుమాళ్లపురుంలో ఏర్పాటు చేసింది. తొండంగి, యు కొత్తపల్లి మండలాల్లోని 38 గ్రామాలకు చెందిన 42 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఆరువేల మంది విద్యార్థులు ఈ కిచెన్ కారణంగా ప్రయోజనంపొందుతున్నారు. అత్యంత ఆధునికమైన కిచెన్ దీని ప్రత్యేకత ఆటోమేటిక్ ఇడ్లీ బెటర్, 15 నిమిషాలలో 1050 ఇడ్లిలు తయారుచేసే స్టీమ్ యంత్రాలు , 12 వందల లీటర్ల సామర్థ్యం కల సాంబార్ తయారు చేసే మెషిన్ మరియు చట్నీ ఇతర వంటలు తయారు చేయడంలో ను ఎక్కడ న్యూట్రిషన్ వాల్యూస్ తగ్గకుండా చేయడం ఇక్కడ ప్రత్యేకత వంటలు తయారు అయిన తరువాత అంతే వేడిగా శుభ్రముగా పిల్లలకు ఆహారాన్ని చేర్చే విధముగా పేకింగ్ చేయడం జరుగుతుంది. అరబిందో ఫార్మా మరియు అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ నిత్యానందరెడ్డి చొరవ పట్టుదల కారణంగా రికార్డు స్థాయిలో కేవలం నాలుగు నెలల్లోనే కాకినాడ జిల్లా పెరుమాళ్ల పురంలో కిచెన్ నిర్మాణం పూర్తిచేసి సేవలను ప్రారంభించగలిగారు. గత నాలుగున్నర నెలల కాలంలోనే అయిదు లక్షల బ్రేక్ ఫాస్ట్ మీల్స్ ను ఈ కిచెన్ ద్వారా అందించడం అభినందనీయం. ఆకలి బాధ లేకుండా విద్యార్థులు విద్యపై దృష్టి సారించి వృద్ధిలోకి వచ్చే విధంగా శ్రద్ధతో నిర్వహిస్తున్న అరబిందో సిబ్బంది, హరేకృష్ణ మూవ్ మెంట్ నిర్వాహకులను. డాక్టర్ శివకుమారన్ డైరెక్టర్ అరబిందో ఫార్మా మరియు అరబిందో ఫార్మా ఫౌండేషన్ అభినందించారు.

## చంద్రబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

### పౌరసరఫరాల డైరక్టర్ జమ్మలమడక



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్ పై చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అవాకులు చవాకులు వాగుతున్నారనీ,రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డైరక్టర్,వైసిపి మహిళా రీజనల్ కన్వీనర్ జమ్మలమడక నాగమణి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుంటూరు జిల్లాలో చంద్రబాబు చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండించారు.అసలు జగన్మోహన్ రెడ్డిని అనే స్థాయి చంద్రబాబుకు లేదనీ, పూటకో మాట రోజుకో వేషం వేసుకుని ఊసరవెల్లి మాదిరిగా మార్పు చెంది పదిహేడు కేసులలో కోర్టులలో స్టేలు తెచ్చుకుని బ్రతుకుతున్న చంద్రబాబు జగన్మోన్ రెడ్డిని అనే నైతికత లేదన్నారు.జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం రాష్ట్రంలో దిగ్విజయంగా కొనసాగుతుందనీ,జగన్ కు ప్రజల నుండి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక పచ్చ మీడియా సహాయంతో ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.గతంలో గ్రాఫిక్స్ మాయాజాలంతో కోట్ల రూపాయిలు ప్రజా ధనం వృదా చేసిన చంద్రబాబు 420 అని తెలుగుదేశం పార్టీ చేసిన పనుల్లో అన్నీ అవినీతిమయం అని వాటిని 420 అంటారనీ,చంద్రబాబు తెలుసుకోవలన్నారు. చంద్రబాబు నువ్వు కట్టిన తాత్కాలిక రాజధాని , తాత్కాలిక సచివాలయం నిర్మాణం లో ని అనుయాయులకి కట్టబెట్టి కి 11 వేల చొప్పున చెల్లించిన కట్టిన వాటి మీద మీ ఫోటో వేసి 420 స్టిక్కర్లు వేయాలి .ఈ రాష్ట్రంలో కేవలం ప్రజల పక్షం ఉన్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలలో పంది కొక్కుల్లా తిన్న పార్టీ వైసిపి పార్టీ కాదన్నారు. ప్రజలు చంద్రబాబు బురిడీ మాటలు వినే పరిస్థితిలో లేరని వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని స్పష్టం చేసారు.

# వరి కర్రలు పచ్చిగా ఉన్నప్పుడే కోతలు కోయాలి..

### ఆర్డీవో ముక్కంటి



**అంబాజీపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** వరి కర్రలు పచ్చిగా ఉన్నప్పుడే కోతల కోయాలని, చేను ఎండిపోయి వరి కర్ర పచ్చిగా లేకపోతే ధాన్యం నూకలుగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతీ రైతు పంట కోసే సమయంలో నేలలో కొద్దిగా తేమ, వరి కర్రలో పచ్చిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో ఎం.ముక్కంటి అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలకు, వీఏఏలకు, వీహెచ్ఎలకు ధాన్యం కొనుగోలు పై అవగాహణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మట్లాడుతూ వరి చేనును పూర్తిగా ఎండిపోయే వరకు చేనుపై ఉంచకుండా రైతులను చైతన్య పరచాలన్నారు. కోసిన ధాన్య%శీ%ను తక్షణమే ఆర్బీకేలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తేమ శాతం తగ్గాలనే ఉద్దేశంతో ఆలస్యంగా కోయడం, వేగంగా ఆరతాయని అధిక ఉష్ణోగ్రతల వద్ద ఆరబెడితే ధాన్యం మిల్లింగ్ చేసినప్పుడు నూక ఎక్కువగా వచ్చే అవకాశం ఉందనే విషయాన్ని రైతులకు వివరించాలన్నారు. మే మొదటి వారంలో తుఫాను ప్రభావం ఉంటుందని హెచ్చరికలు వస్తున్న దృశ్యా వరి పంటలను వేగవంతంగా కోతలు కోసేలా చూడటమే కాకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ధాన్యం విక్రయించుకునేందుకు ఆర్బీకే వచ్చిన రైతులకు సహకరించాలన్నారు. రైతులు అడిగిన గోనె సంచులు ఇవ్వాలన్నారు. మిల్లర్ల నుండి తక్షణమే గోనె సంచులు వెనక్కి వచ్చేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి. మంగతాయారు, ఏఓ సీహెచ్.డి.విజయ్ కుమార్ లు ఉన్నారు.

# మీకు అండగా మేముసైతం

### జనసేన నాయకురాలు బత్తుల



**సీతానగరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఆపదలో ఎవరున్నా వారి యోగక్షేమాల కోసం వారి శ్రేయస్సు కోసం తామెల్లపుడూ అందుబాటులో ఉంటామని జనసేన నాయకురాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలంలో పలు గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతున్న వారిని బత్తుల వెంకటలక్ష్మి పలుకరించారు. భూపాలపట్నం గ్రామానికి చెందిన పంతం గంగరాజు డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగానూ అదే గ్రామానికి చెందిన పంతం పృధ్వి ప్రమాదంలో కాళ్ళకి గాయం కాగా, మరో సంఘటనలో ఉల్లింగి రాంబాబు ప్రమాదంలో గాయపడగా ఆసుపత్రులు పలకరించి ఆర్థిక సహాయం అందజేశారు. మరో ఘటనలో భూపాలపట్నం గ్రామానికి చెందిన పంతం దుర్గ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో ఉండగా బాధితురాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఏ విధమైన అవసరం ఏర్పడిన తమకు తెలియపరచాలని వెంకటలక్ష్మి అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీస మానవ ధర్మంగా మనమందరం తోటి వారికి సహాయ పడడం మనందరి ధర్మమని భత్తుల వెంకటలక్ష్మి అన్నారు. గుల్లింకల లోవరాజు, ఎం తపన్ కుమార్, మెండి సురేష్, పామర్తి శ్రీను, ముత్తం సుబ్బు , సుంకర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## బూత్ కమిటీలు కష్టపడి పనిచేయాలి

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 28,ప్రభాత వార్త:** బూత్ కమిటీలు ద్వారానే పార్టీ బలోపేతంచేసే విధంగా కార్యకర్తలు కృషిచేయాలని, నియోజకవర్గంలో ఇప్పటికే బూత్ కమిటీలు నిర్మాణం జరిగాయని నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు అన్నారు. ఈ నెల 30న జరిగే మన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. గురువారం వీవీ మెరకలో నియోజకవర్గ కో బికన్వీనర్ చంపాటి శివరామకృష్ణంరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస్ నగేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అన్నారు.



## జల్ జీవన్ మిషన్ ద్వారా అందరికీ త్రాగునీరు

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 28,ప్రభాత వార్త:** జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఒక్కరికి త్రాగునీరు కొళాయి ఏర్పాటు చేయనున్నట్లు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని అంతర్వేది దేవస్థానం గ్రామంలో గల చెరువు నందు 17,33,88,000/- రూపాయలతో ఎఫ్ హెచ్ టి సి ఎస్ ద్వారా త్రాగు నీటి కోసం నిర్మించనున్న రెట్రో ఫిట్టింగ్ పనికి శంకుస్థాపన చేశారు. ఈ జలజీవన్ మిషన్ ద్వారా రానున్న రోజుల్లో అంతర్వేది దేవస్థానం, అంతర్వేది పల్లిపాలెం గ్రామాలకు త్రాగునీటి కష్టాలు తొలగిపోతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీర మల్లికార్జునరావు,నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, జడ్పీటిసి అన్నపూర్ణ ,వైస్ ఎంపీపీలు దీవెన కుమారి, చిన్న రాజా, సర్పంచ్ కొండా జాన్ బాబు, ఎంపిటిసి బైరా నాగరాజు,వైకాపా నాయకులు కేఎస్ఎన్ రాజు,గెడ్డం అమ్ములు తదితరులు పాల్గొన్నారు.



## జనసురక్ష పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కాట్రేనికోన ఏప్రిల్28(ప్రభాతవార్త) :** జనసురక్ష పథకాలు సద్వినియోగం చేసుకోవాలనిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. లక్ష్మీనారాయన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జన సురక్ష పథకాలపై మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త పథకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనసురక్ష పథకాలైన జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకాలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. సురక్ష భీమా యోజనలో సంవత్సరానికి రూ.20 లు ప్రీమియం చెల్లించాలన్నారు 18 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు వరకు వయస్సు ఉన్నవారు అర్హులు కాగా, ప్రధానమంత్రి జీవన జ్యోతికి సంవత్సరానికి రూ.436 లు చెల్లించాలని ,వయస్సు 18 నుండి 50 సంవత్సరాలు లోపు వారు అర్హులన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ జన సురక్ష భీమా యోజనలో నమోదు కావాలని కాట్రేనికోన గ్రామ పంచాయతీ సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎమ్. ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గిడ్ల శ్రీనివాసరావు, నల్లా రాంబాబు, యూనియన్ బ్యాంక్ అధికారులు జి.ఎల్.ఎస్.సీ. వర్మ, పి. హరీష్ కుమార్ నాయక్, ఎం. రాంబాబు, వి. ఓ.ఏలు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు




**ముమ్మిడివరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఒక వ్యక్తిని ఎనక నుండి వస్తున్న మరో మోటార్ సైకిల్ ఢీ కొట్టడం తో అతను గాయపడ్డాడు ముమ్మిడివరం ఎస్బీబీ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న డేవిడ్ లివింగ్ స్టన్ శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా స్థానిక కాశి వారి రూము సెంటర్లో వెనక నుండి వస్తున్న మరో మోటార్ సైకిల్ డీ కొట్టడంతో అతను కిందపడి గాయపడ్డాడు దీంతో అతన్ని ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పసిపిల్లలకు ఎసి వేస్తున్నారా?



ఎండలకు మనమే తట్టుకోలేకపోతున్నాం. ఇక పసివాళ్ల సంగతేంటి? 'అందుకేగా ఎసి ఏర్పాటు చేశాం అంటారా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొత్త సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది.

- పిల్లలు గదిలో ఉన్నప్పుడు ఎసి వేయొద్దు. ముందుగానే వేసి, వాతావరణం చల్లబడ్డాకే పిల్లల్ని గదిలోకి తీసుకెళ్లాలిం. ఉష్ణోగ్రత 27 డిగ్రీలకంటే తగ్గకుండా చూసుకోవాలి. చల్లదనం నేరుగా వారికి ముఖానికి తగలకుండా చేసుకోవాలి.
- ఏకధాటిగా వేసి ఉంచాల్సిన పనిలేదు. గది చల్లబడింది అనిపించాక ఆపేయొచ్చు. తలుపులు తరచూ తెరవకుండా ఉంటేచాలు.
- ఎసి గాలికి పిల్లల లేద చర్మం పొడిబారుతుంది. కాబట్టి, ఎక్కువగా మాయిశ్చరైజర్ రాయండి. చేతులు, కాళ్లు కప్పే దుస్తుల్ని వేయాలి. ఇవి చలి నుంచి వారిని కాపాడతాయి. టోపీని కూడా పెట్టండి. దుప్పటి కప్పుతుంటే మోచేతుల కిందకే ఉండేలా చూసుకోండి.
- నిర్ణీత కాలవ్యవదుల్లో తప్పకుండా సర్వీసింగ్ చేయించండి. దీనిలోనూ దుమ్ము చేరుతుంటుంది. ఈ సూక్ష్మకణాలు వాళ్లలో ఆస్తమా, అలర్జీలకు కారణమవుతాయి. అందుకే సర్వీసింగ్ తప్పనిసరి.
- ఇంట్లో ఒక గదిలోంచి ఇంకో గదిలోకి పిల్లల్ని తీసుకెళ్లడం మామూలే. కానీ ఒక్కసారిగా చల్లటి వాతావరణం నుంచి వేడి ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లొద్దు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ❑

## క్యాబేజీ చనా దాల్

**కావలసిన పదార్థాలు :** క్యాబేజి – ఒకటి, శనగలు– అర కప్పు, పచ్చి కొబ్బరి–అర కప్పు, కల్లి ముక్కలు– అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు– అయిదు, కరివేపాకు–రెండు రెబ్బలు, పచ్చిమిర్చి–ఒకటి, పసుపు–అరస్పూను, కారం–అరస్పూను, ఆవాలు, జీలకర్ర–అర స్పూను, కొత్తిమీర తరుగు– స్పూను, ఇంగువ–చిటికెడు, ఉప్పు, నూనె, నీళ్లు–తగినంత.

**తయారు చేసే విధానం :** ముందుగా శనగల్ని గంట పాటు నానబెట్టాలి. పాన్‌లో నూనెవేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడించి ఇంగువ, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు కలిపి వేయించాలి. దీంట్లోనే క్యాబేజీ, పచ్చి శెనగలు, మిర్చి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అవసరమైతే అర కప్పు నీళ్లు కూడా వేయొచ్చు. క్యాబేజీ సగం ఉడికాక కొబ్బరి కలిపి మళ్లీ మూత పెట్టాలి. అయిదు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి పైన కొత్తిమీర తురుము చల్లాలి. ❑

# స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో..



ఉన్నత విద్య నభ్యసించిన ఆమె.. పెళ్లి తర్వాత కట్టుబాట్లకు విలువిచ్చి ఇంటికే పరిమితమైంది. అయితే ఆ గ్రామంలోని మహిళలు కనీస అవగాహన లేక ఎలా వెనకబడ్డారో గమనించి.. వారిని సాధికారత దిశగా నడిపించాలనుకుంది. అందుకోసం స్వయం సహాయకబృందాలను ఏర్పాటు చేసింది. ఆమే మధ్యప్రదేశ్‌కు చెందిన నీతూ నాగ్‌పురి ఆ విశేషాలు తన మాటల్లోనే...

**మార్పు లేదని బాధపడితే సరిపోదు...** అందుకోసం మొదటి అడుగు మనమే వేయాలనేది నా తత్వం. మాది బాలాఘాట్ జిల్లాలోని థేమా అనే చిన్న పల్లెటూరు. హిందీలో పిజి చేశాను. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నప్పుడే పెళ్లికుదిరింది. మావారిది ఈ దగ్గర్లోని బొడా అనే గ్రామం. పెళ్లయ్యాక అత్తింట్లో అడుగుపెట్టిన కొన్ని రోజులకే.. ఆ ఊరి మహిళల స్థితిగతులు అర్థమయ్యాయి. వారెవరికీ కనీస స్వేచ్ఛ లేదు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే ఈ ఊళ్లో ఆడవాళ్ల పరిస్థితి. జీవనవిధానం మారాలంటే వారు ఆర్థిక సాధికారత దిశగా అడుగువేయాలని భావించా. ఆ మార్పుకి నేను ముందడుగు వేయాలనుకున్నా. నా ఆలోనను మా వారికి చెప్పాను. ఆయన చాలా సంతోషించి నాకు వెన్నుదన్నుగా నిలుస్తానన్నారు.

**స్వయం సహాయక సంఘాలతో..**

మా గ్రామంలో మొట్టమొదటి స్వయం సహాయక సంఘాన్ని 2017లో ప్రారంభించాను స్థానిక మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఇల్లిల్లూ తిరిగేదాన్ని. ఈ కార్యక్రమాలతో రోజంతా తీరిక లేకుండా గడిపేదాన్ని. ఆ సమయంలో నా భర్తే ఇంటి పనుల్లో సాయం చేసేవారు. రెండేళ్ల బాబుని అత్తమామలు చూసుకునేవారు. కొన్నిసార్లు పిల్లాడు నన్ను వదిలిపెట్టలేనప్పుడు వెంట సమావేశాలకు తీసుకెళ్లేదాన్ని. మహిళల్లో మార్పు తీసుకువస్తానని చెప్పినప్పుడు నన్ను మొదట నమ్మిది నా భర్తే ఇప్పుడు ఊరు ఊరంతా నాపై నమ్మకాన్ని ఉంచింది. ఈ క్రమంలో మా బంధువు తారా నాగ్‌పురి నా ప్రయాణంలో తోడయ్యారు. ఇద్దరం కలిసి పది స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేశాం. ఇంతకు ముందు కుటుంబ పెద్ద ఇచ్చిన కొద్దిపాటి మొత్తాన్నే ఆడవాళ్లు వ్యక్తిగత అవసరాలకు వినియోగించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు వారి చేతిలోనూ ఎక్కువ మొత్తంలో డబ్బు ఉంటోంది. దీనిద్వారా వారు పొదుపూ, మదుపూ చేయ గలుగుతున్నారు. అంతకు ముందు 7 నుంచి 8 వేలు ఉన్న వారి నెలవారీ ఆదాయం ఇప్పుడు పదివేలకు పెరిగింది. మహిళలు ఈ మొత్తాన్ని పిల్లల చదువుల కోసం వినియోగిస్తారు. మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయం, స్టాక్స్ వంటి వాటి గురించిన సమాచారం తెలుసుకుంటున్నారు. మా ఊరి మహిళల్లో వచ్చిన చైతన్యం గురించి తెలిసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఆర్ఎఫ్ఐఎస్) మా గ్రామంలో మరిన్ని సేవాకార్యక్రమాలకు చేయూత నివ్వాలనుకుంది. ముఖ్యంగా వ్యవసాయంలో దిగుబడులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ సలహాతో ఎకరాకు రూ.400 ఖర్చుతోనే ఆకుతొలుచు పురుగుని అరికట్టి అధిక దిగుబడులను సాధజంచగలిగాం. భవిష్యత్తులో సామూహిక వ్యవసాయానికి ప్రణాళికలూ వేసుకుంటున్నాం. ❑



# వేసవిలో కూల్ కాటన్స్!

వేసవిలో కాటన్ దుస్తులు చుడీదార్లు, చీరలే కళ్ల ముందు మెదులుతాయి. కానీ వీటికన్నా వినూత్నంగా కనిపించే గౌన్ ఫ్రాక్స్ కూడా ఉంటాయి. అమ్మాయిలు వాటితో కూడా సమ్మర్‌లో కూల్‌గా, స్టయిల్‌గా కనిపించవచ్చు.







## చెలి చిట్కా



గట్టిపడిన బూట్ పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువు గా వాడుకోవచ్చు.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో పక్క తడపడం-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు:** తరుచు యూరినేషన్, యూరిన్ సరిగా రాకపోవడం, మూత్రం వచ్చే ముందు ముక్కడం, చుక్కలు చుక్కలుగా మూత్రం పడడం నిద్రా భంగం, అలసట, దప్పిక ఎక్కువగా ఉండడం గిల్టీ ఫీలింగ్, సిగ్గుపడడం, ఎవ్వరితోను సరిగా కలవలేక పోవడం ఉంటుంది.

**రిస్క్:** ఫ్యామిలీ హిస్టరీ, ఎడిహెచ్‌డి, బుద్ధి మాంద్యం, థైరాయిడ్ కిడ్నీ వ్యాధులున్న పిల్లలు స్ట్రెస్, ఆందోళన ఉన్నవారిలో, పోషకాహార లోపం ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** అలసట, ఫ్రస్టేషన్, యూరిన్ ఇన్ఫెక్షన్, ఆంగ్జైటీ న్యూరోసిస్, ఆత్మనూన్యత భావం, రాషెస్ (పొక్కులు), చదువులో, ఆటల్లో వెనకబడిపోవడం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** చైల్డ్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్, రక్తం, మూత్రం పరీక్షలు, కల్చర్‌టెస్ట్, ఎక్స్‌రే, స్కానింగ్ ద్వారా నిర్ధారాంచవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : పిల్లలకి సంవత్సరం నుండే టాయిలెంట్ ట్రైనింగ్ ఇవ్వాలి. పిల్లలు నిద్రపోయేముందు, మధ్యలో రెగ్యులర్‌గా లేపిమూత్ర విసర్జన చేయించాలి. క్రింద రబ్బర్ షీట్ వేయాలి. సాయంత్రం నుండి నీళ్ళు, జ్యూస్‌లు త్రాగించరాదు. రాత్రి 7–8 గంటలకే భోజనం పెట్టాలి. అంటే నిద్రపోయే 2 గంటల ముందే భోజనం పెట్టాలి. భోజనం పెట్టిన వెంటనే నిద్రపుచ్చరాదు. చీకటి పడిన తర్వాత కాఫీ, టీ కోలా, కూల్‌డ్రింక్స్, సోడా చల్లని జ్యూస్‌లు, చెరుకురసం, ఐస్ క్రీమ్స్, చల్ల నీళ్ళు ఇవ్వరాదు. పిల్లలు ప్రశాంతంగా నిద్రపోయేలా తల్లిదండ్రులు లేదా పెద్దలు కబుర్లు, కథలు, మంచి విషయాలు చెప్పడం వల్ల స్ట్రెస్ తగ్గి నిద్రలో మూత్రం వస్తున్నప్పుడు పిల్లలు మేలుకునేలా చేస్తుంది. ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉండాలి. పిల్లల ముందు తల్లి దండ్రులు కొట్లాడరాదు. లైఫ్ స్టయిల్ అలవాట్లు మార్చాలి. మూత్రాశయం, యురెటర్స్ బలింగా ఉండడం కోసం మంచి పోషకాహారం, ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడించాలి. పిల్లల్ని తిట్టడం, కొట్టడం, పనిష్‌మెంట్ ఇవ్వరాదు. వాళ్ళను వాళ్లంతట వాళ్ళే లేచి బాత్‌రూమ్‌కి వెళ్లి మూత్ర విసర్జన చేసేలా ఎంకరేజ్ చేయాలి. అవసరమైతే గిఫ్ట్‌లు ఇవ్వాలి. ముందు ఇంట్లో వాళ్ళు ఆందోళన పడకుండా సమస్యని సరిదిద్దాలి. ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్, గోధుమ పొట్టు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు, ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు, అరటి, ఆపిల్,ద్రాక్ష, దానిమ్మ వంటి పండ్లు, క్యారట్, దోస ఆకుకూరలు, కాయకూరలు, వెజటబుల్ సలాడ్స్, తులసి రసం ఇవ్వాలి. బెడ్‌రూమ్‌లో చీకటిగా ఉండకుండా బెడ్‌లైట్ ఉంచాలి. స్కూల్ మారినా, ఇల్లు మారినా, ఇంట్లో క్రొత్తమెంబర్ వచ్చినా, ఎవరైనా చనిపోయినా, స్నేహితుల కామెంట్స్, అర్థం లేని భయాలు, టివిలో దయ్యాల సినిటమాలు, సెల్ ఎక్కువగా చూడడం చేయరాదు. అవసరమైతే బిహేవియర్ థిరపీ, హార్మోన్ రిప్లేస్ థిరపీ, సైకాలాజికల్ థిరపీ, బెడ్‌వెట్టింగ్ అలారమ్స్, మందులు, యురెత్రల్ డైలాటేషన్ వంటి సర్జరీలు 7–8 సంవత్సరాలు దాటిన పిల్లల్లో డాక్టర్ సలహాల్ని పాటించాలి.

**హోమియో చికిత్స :** కాల్కేరియాకార్బ్ బొద్దుగా ఎదుగుదల లోపం ఉన్న,



జలుబు, టాన్సిలైటిస్ ఉన్న వారిలో ప్రక్క తడపడం వుంటే ఈ మందు ఇవ్వవచు . సినా కడుపులో పురుగులున్నప్పుడు కాష్టికం – మూత్రశయ కండరాల బలహీనత ఉన్నప్పుడు వాడవచ్చు. ఇవేగాక కాంథరిస్, కాలీఫాస్, స్పైజీలియా, ఆసిడ్‌ఫాస్ వాడవచ్చు. ❑

# లిప్ బామ్ చేసేద్దామా !

లిప్ అందాన్ని కాపాడుకునే తాపత్రయంతో ఈ మధ్య సౌందర్య ఉత్పత్తులను తెగ వాడేస్తున్నారు. అయితే, వీటిల్లోని హానికారక రసాయనాలు దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. వీటికి బదులు సహజ సౌందర్య ఉత్పతులు వాడాలనుకుంటే.. సులువుగా తయారు చేసుకోగలిగిన వాటిల్లో లిప్‌బామ్ ఒకటి. దీని తయారీకి టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలో ఇ తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత దాన్ని కిందకిదింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి చల్లారనిస్తే సరి నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది. అందాన్నీ ఆరోగ్యాన్నీ కూడా పెంచుతుంది. ❑



# సెలవుల్లో పిల్లలకు..


ఇన్నాళ్ల తీరిక లేకుండా గడిపేసిన పిల్లలు. ఈ రెణ్నెల్లు ఇల్లు పికి పందిరే స్తారు. అలాంటి చిచ్చర పిడుగుల అల్లరికి అడ్డుకట్ట వేయాలంటే వాళ్లకీ సరదాగా కాస్త పని చెప్పండి.

- అసలు పిల్లలు ఈ సెలవుల్లో ఏం చేయాలనుకుంటున్నారో వారి చేతే ఓ కాగితంమీద రాయించండి. వారి ఆలోచనలు, అభిరుచులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దానికి తగ్గట్లే ప్రణాళక సిద్ధం చేయండి.
- ఇప్పటి వరకూ హోంవర్క్‌లు, పరీక్షలు. పిల్లలకు విసుగు, ఒత్తిడి తెప్పించి ఉంటాయి కాబట్టి చదువుకు భిన్నంగా ప్రకృతితో మమేకం చేయండి. మట్టితో బొమ్మలు చేయించడం, ఆరుబయట పరుగులు, సృజన్మాతకతకు మెరు గు పెట్టుకునేలా వృథాతో ఉపయెగపడే వస్తువుల తయారీ వంటివి నేర్పించండి.
- పిల్లల్లో పఠనాసక్తి పెంచాలంటే.. మంచి మంచి కథల్ని పరిచయం చేయాలి. వారికి చిన్న చిన్న కథల పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి. అప్పుడప్పుడు గ్రంథాలయాలకు తీసుకెళ్లండి. చదివి వినిపించండి. సరదాగా మీరు చదివించుకోండి. ఇవన్నీ వారికి చదవాలనే ఆసక్తిని పెంచుతాయి. ఈ సెలవుల్లో కొత్త కోర్సునో, వారి అభిరుచికి సానపెట్టుకునే అంశంలోనో శిక్షణ ఇప్పించండి. వారిలో కొత్త ఆసక్తులు మొదలువుతాయి.




# వాలి, రావణ మైత్రీ బంధం

విశ్రవసుని కుమారుడు రావణాసురుడు రావణుడు శివుని గురించి ఘూర తపస్సు చేసెను. ఒక వేయి దివ్య వత్సరాలకో శిరసు చొప్పున దేవమాన కాలము ప్రకారం పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసి తన పదిశిరసులను మహాశువునికి అర్పించి ఎన్నో వరములను పొందినాడు. ఆ అహంకారం తలకెక్కగా, సమస్త లోకాలలో రాజు లందరినీ జయించి మహావీరుడుగా పేరొందినాడు రావణుడు కాలమావిధముగా గడచుచుండ వానరశ్రేష్ఠుడైన వాలియొక్క బలపరాక్రమాదులనుగూర్చి వినినాడు ఏమైనా వాలిని కూడా జయించి మరెవరూ తనంతటి పరాక్రవంతుడు ఇచ్చట ఉండరాదని తలంచాడు రావణుడు. వెంటనే రావణుడు వాలి నివసించు కిష్కింధకు పయనమాయెను కిష్కింధలో ప్రవేశించి, వాలిని గూర్చి వాకబు చేయగా వారు భయముతో రావణుని చూచి వణకుచూ మా ప్రభువు యథావిధిగా నలుసముద్రములలో స్నానమాచరించి వచ్చునని పలికినారు వెంటనే రావణుడు వాలిని వెదుకుతూ పోయి దక్షిణ సముద్రములో స్నానమాచరించి, సూర్య భగవానునకు అర్ఘ్యము విచ్చుచుండ, వెనుక నుండి వెడలి గట్టిగా వాలిని వాటేసుకునగా, అది గమనించి, ఏమీ తెలియనటుల వాలి వానిని తన రెండు బాహువులందుగట్టిగా నొక్కి ఇరికించి పట్టుకొని ఎగురుతూ మిగిలిన మూడు సముద్రాలలో మునకలు వేయించె తదనంతరతం రావణునిపై నుండి క్రిందకు జారవిడచెను వాలి. అంతరావణుడు, గడగడవణకుచూ, వాలికి పాదాక్రాంతమైనాడు. నాటి నుండీ వారిరువురూ ఎంతో సఖ్యతతో మెలగుతూ వచ్చినారు. తదనంతరకాలమున వాలి, రావణుల దుష్కృత్యములవలన శ్రీరామునిచేతిలో హతులైనారు.



- మల్లాది సోమేశ్వర శర్మ

# సైంధవ్ నుంచి మరో అప్‌డేట్



విక్టరీ వెంకటేష్, 75వ ల్యాండ్ మార్క్ మూవీ సైంధవ్...కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయన పల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలకపాత్ర ల్లో నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్‌ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు.. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తోంది.. ఇటీవలే రుహానిశర్మ పాత్రను డాక్టర్ రేణుగా పరిచయం చేశారు.. శుక్రవారం ఈసినిమాలో మరో కీలకపాత్రను పరిచయం చేశారు. బ్యూటి ఫుల్ అండ్ టాలెంటెడ్ ఆ ంఢ్రియా జెర్మియా ఈచిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు.. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌లో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్‌తో కన్పించింది.. ఆంఢ్రియా, పోస్టర్‌లో స్పోర్ట్స్ బైక్‌ను కూడ గమనించవచ్చు... ప్రధాన తారాగణంగా పాల్గొంటున్న సైంధవ్ షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తు న్నారు... సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తు న్నారు.. ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేయ నున్నామని తెలిపారు.. ఈచిత్రాన్ని పాన్‌ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది..



# ఖుషీ నుంచి సమంత బర్త్‌డే స్పెషల్ పోస్టర్

టాలెంటెడ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ సమంత... వైవిధ్యమైన చిత్రాలతో దూసుకుపోతోంది.. విమెన్ సెంట్రిక్ మూవీస్‌తోనూ ఆకట్టుకుంటుంది.. రీసెంట్‌గా వచ్చిన యశోధ, శాకుంతలం చిత్రాల్లోని నటనతో మెప్పించింది.. త్వరలో తను ఖుషీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. గత ఏడాది రావాల్సిన సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది.విజయ్ దేవర కొండ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా సమంత బర్త్‌డే సందర్భంగా ఖుషీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది .. చూడగానే ఆకుట్టకునేలా ఉన్న ఈ స్టిల్‌లో సమంత ఐడి కార్డు వేసుకుని ఏదో సాఫ్ట్‌వేర్ ఆఫీసులోకి వెళుతున్నట్టుగా ఉంది..తన లుక్ బర్త్‌డే మూడ్‌కు తగ్గట్టుగా చాలా జాయ్‌ఫుల్‌గా కన్పిస్తోంది.. ఈ సందర్భంగా తనకు విజయ్ దేవరకొండతో పాటు పలువురు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలుపుతూ పోస్టర్‌ను అభినందిస్తు న్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఖుషీ చిత్రానిన ఈ ఏడాది సెప్టెంబర్1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# 'ఉగ్రం' వపర్‌ఫుల్ టైటిల్ సాంగ్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. అల్లరి నరేష్,విజయ్ కనకమేడల, మరో పెద్ద హిట్ అందించనున్నారని ప్రమోషనల్ కంటెంట్ భరోసా ఇచ్చింది.. శుక్రవారం ఉగ్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ సాంగ్ ట్రాక్‌ను హైలీ పవర్‌ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు.. గూస్



బంప్స్ తెప్పించే ఎమోషన్‌తో ఈ పాటను స్కోర్ చేసి స్వయంగా ఆలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్‌ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది.. పాటలో కన్పించిన విజువల్స్ ఇంటెన్స్, గ్రిప్సింగ్ స్టన్నింగ్‌గా ఉన్నాయి... ఉగ్రం చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# 'భోగి' చిత్రం ఫస్ట్‌లుక్ విడుదల

శ్రీ సీ క్రియేషన్స్ పతాకంపై ప్రదీప్ చంద్ర నిర్మాతగా వరుణ్ కె దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భోగి సక్సెస్ కథాంశంతో, యూత్ ఎంటర్‌టైన్‌గా రూపొందిన ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంఆ జరుపుకుంటోంది.. త్వరలో విడుదలకు సిద్ధం అవుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ హీరోయిన్ హెబ్బపటేల్, ప్రముఖ నిర్మాత డిఎస్ రావు, నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ విడుదల చేశారు.. ఈసందర్భంగా పాత్రికే యుల



తో పలు విశేషాలను తెలిపారు.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సంఘటనలను వివరిస్తూ, సున్నితమైన అంశాలను నలుగురు మహిళలు ఏవిధంగా ఎదుర్కొన్నారు. అనే థ్రిల్లర్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించామని అన్నా రు.. నిర్మాత ప్రదీప్ చంద్ర మాట్లాడుతూ, చిన్న చిత్రమైనామంచి క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకుండా ఈచిత్రాన్ని నిరిమంచామని, ఒక మంచి చిత్రాన్ని చూసిన అనుభూతిని మీకు తప్పకుండా ఈ చిత్రం కలిగిస్తుందని అన్నారు. అతి త్వరలో ట్రైలర్‌ను , ఆ తర్వాత చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు.. ఈచిత్రంలో ప్రార్ధన, రాజ్యలక్ష్మి, శృతి , సిరి సిద్దు, సతీష్ తదితరులు నటించారు.

# ఆడియెన్స్‌ను మెప్పించేలా 'వ్యవస్థ'

వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తూ ఆడియెన్స్ హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుని దూసుకెళ్తున్న ఓటిటి మాధ్యమం జీ5 సక్సెస్‌ఫుల్ సినిమబాలు, సిరీస్‌లు షోస్‌తో ఆకట్టుకుం టున్న ఈ టాప్ ఓటిటి మాధ్యమంలో ఏప్రిల్ 28 నుంచి వ్యవస్థ స్ట్రీమింగ్ కానుంది.. ఈ కోర్టు రూమ్ డ్రామా సిరీస్‌ను ఓయ్‌ఫేమ్ ఆనంద్ రంగ తెరకెకి ్కంచారు.. గురువారం సిరీస్ లాంచ్ డే ప్రెస్‌మీట్ నిర్వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ లేఖ మాట్లాడుతూ, జీ5 సపోర్ట్‌తో వ్యవస్థ కాన్సెప్ట్‌ను చక్కటి కోర్టు రూమ్ డ్రామాగా రూపొందించామన్నారు.. ఇలా అని కాకుండా ఎంగేజింగ్‌గా ఉంటుందన్నారు. జీ5 సౌత్ కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయితేజ్ మాట్లాడారు.. ప్రతిరెండు నెలలకు




ఓసారి జీ5 బ్లాక్ బస్టర్ కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందిస్తోందన్నారు.. పులి మేక వంటి బ్లాక్‌బస్టర్ సిరీస్ తర్వాత వ్యవస్థ అనే సిరీస్‌తో మీ ముందుకు రాబోతున్నామన్నారు. ఇది కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఆనంద్, రంగ గారు అద్భుతంగా డైరెక్టు చేస్తే , పట్టాభిగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించారన్నారు. హెబ్బాపటేల్ పాత్ర ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. త్వరలోనే వ్యవస్థ 2తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఆశిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొడ్యూసర్ వెంకట కృష్ణ, సంయుక్త, హెబ్బాపటేల్, కార్తీక్ రత్నం, దర్శకుడు ఆనంద్ రంగ , సంతప్‌రాజ్ తదితరులుమాట్లాడారు. కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియదర్శిని, శ్రీతేజ,గురు రాజ్, శ్రీవాణి, సిరీస్ లీడ్ దుఇనయా, క్రియేటివ్ లీడ్ సుహాసిని పాల్గొన్నారు.




# హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ గా 'మెన్ టూ'

నరేష్ అగస్త ్య, బ్రహ్మాజీ, హర ్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల రియా సుమాన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం మెన్ టూ... లాన్ త్రెస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్నిమే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడారు.. మెన్‌టూ అనే ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుందన్నారు. ఆడియెన్స్‌కు




ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ఫుల్ మీల్స్ లాంటి సినిమా మంచి టీం చేసిన ప్రయత్నం ప్రేక్షకులను ఆకట్టుకుంటందన్నారు. సినిమాను మే 26న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు.. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ .జి.రెడ్డి మాట్లాడుతూ, మెన్స్ టూ.. సినిమాతోఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఓ విషయానిన ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడ చూడాలని చెబుతూ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా మెన్ టూను రూపొందిస్తున్నామని అన్నారు. మే 26న భారీగా సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

# ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే!



రష్మిక మందన్నా .. ఫ్యాన్స్ పెరుగుతున్న కొద్దీ అమ్మడు అందాల ఆరబోత ఓ రేంజ్‌లో ఉంటోంది.. బాలీవుడ్ భామలకు ఏమాత్రం తగ్గకుండా తన గ్లామర్‌ను ప్రదర్శిస్తోంది.. దక్షిణాది నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ఈ బ్యూటీ గ్లామర్ విషయంలో తగ్గేదేలే..అన్నట్టుగా ఉంటుందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో అదరిపోయేరీతిలో తెగ రచ్చచేస్తు న్నాయి.. క్రీమ్ కలర్‌షార్ట్ వేసుకుని కుర్రకారు గుండెల్లో హీటు పుట్టించేలా ఉన్నాయని అంటున్నారు.. దగ్గర నుంచి తీసిన ఈ ఫొటోను చూస్తే ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. అమె అందానికో దండం అంటే ఏమోజీల ద్వారా నెటిజర్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తు న్నారు. కెరీర్ పరంగా చూస్తే రష్మిక ఇపుడు పుష్ప2తో బిజీగాఉంది.. అంతేకాకుండా సందీప్‌రెడ్డి వంగా, రణబీర్ కపూర్ కాంబోలో వస్తున్న యానిమల్ మూవీలో రష్మిక చేస్తోంది.వీటితోపాటు మరికొన్నిప్రాజెక్టులకు సైన్‌చేసింది..

# అందుకే నా సినిమాలను ఇష్టపడతారు


## తన సక్సెస్ సీక్రెట్ చెప్పిన శేఖర్ కమ్ముల

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సందడి చేశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 24వ ఎడ్యుకేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌ను శేఖర్ కమ్ముల ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి శేఖర్ కమ్ముల మాట్లాడారు.. ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ అంటే బిర్యానీ, ఇరానీ చాయ్ కేక ఆదు. గొప్ప ప్రేమకు నిలయం అన్నారు. ఈ విషయం నా సినిమా ద్వారా చెప్పానని అన్నారు. కానీ ఇక్కడ చాలా మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు



న్నారు కాబట్టి మరోసారి చెబుతున్నా.. హైదరాబాద్‌ను చూస్తే ఎవరైనా ప్రేమలో పడాల్సిందే అన్నారు. కుల్ కుతుబ్‌షా బాగమతిల ప్రేమ చాలా అందంగా ఉండేదని అన్నారు.. మూసీ నది ఒడ్డున వారి ప్రేమ గొప్పగా సాగిందన్నారు. వారి ప్రేమకు నిదర ్శనంగా అప్పట్లో ప్యారనాపూల్ బ్రిడ్జి కట్టారన్నారు.. ఇపుడు దాన్ని మనం పూరానాపూల్ బ్రిడ్జి అంటున్నామన్నారు.. హైదరాబాద్ అంటే అంత ప్రేమ మనకు.. సినిమాలతో కూడ ఇక్కడ ప్రేమలో పడొచ్చు అని అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి సినిమాలు వచ్చాయి. మన ప్రాంతం, మన దేశం అని కాకుండా ప్రపంచ మంతా చూసి సినిమాలు వస్తున్నాయని అన్నారు. ఈ రోజు మనం లేకున్నా రేపు మన సినిమాలుబతికే ఉంటాయన్నారు.. సినిమా అనేది నా దృష్టిలో ఏంటంటే.. మంచిని ప్రోత ్సహించేలా ఉండాలన్నారు. సినిమా ద్వారా మంచి మార్పును తీసుకొచ్చేలా ఉండాలన్నారు.. ఇదే విషయాన్ని నేను నా సినిమాల ద్వారా ప్రయత్నిస్తుంటానని అన్నారు. సినిమా అనేది యూనివర్సల్‌గా ఉండాలని, న్యూయార్క్‌లో బాష తెలియనివారు కూడ చూస్తే అర్ధం కావాలన్నారు. సినిమాకు యూనివర్సల్ అప్పీల్ ఉండాలన్నారు.. ఇవాళ తీసిన సినిమా మరో పదేళ్లయినా చూసేలా ఉండాలన్నారు. పాత పడకూడదు అన్నారు. అది చూశాక గర్వపడేలాఉండాలన్నారు.. పిల్లలతో కలిసి చూసేలా ఉండాలన్నారు. కానీ ఇది ఎలా సాధ్యమంటే.. సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నానని అన్నారు. అందుకే కిందిస్థాయి నుంచి ఆలోచించటం మొదలు పెట్టాలని అన్నారు. డాకు ్యమెంటరీ తీసినా, ఫిల్మ్ తీసినా , ఎక్కడ పోస్టు చేసినా దిగువస్థాయిని ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.. ఎంపథితో చూడాలన్నారు.. మనిషి, జంతువు వైపు ఆలోచిస్తే జంతువు తీసుకోవాలి... అందుకే చాలా మంది నా సినిమాలను ఇష్టపడతారని అన్నారు.విద్యార్థులు మీరు ఏం కల కంటున్నారో వాటిని సాధించేందుకు కృషిచేస్తే గొప్పవాళ్లు అయినట్టే అన్నారు.. అనంతరం ఈఫిల్మ్ ఫెస్టివల్‌లో డాకు ్యమెంటరీ, షార్ట్‌ఫిల్మ్ సహా ఇతర విభాగాల్లో విజేతలుగా నిలిచిన13 మందికి శేఖర్ కమ్ముల ట్రోఫీతోపాటు సర్టిఫికెట్లును అందజేసి వారితో ఫొటో దిగి ఉత్సాహ పరిచారు.

# మణిపూర్‌లో సిఎం సభా వేదికకు నిప్పు పెట్టిన ఆదివాసీ సంఘం



**ఇంఫాల్,ఏప్రిల్ 28:** మణిపూర్‌లో నిరసనకారులు ముఖ్యమంత్రి పాల్గొనాల్సిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సభా వేదికను దహనం చేశారు. శుక్రవారం చురాచాంద్‌పూర్‌లో సిఎం బీరెన్‌సింగ్ పర్యటించాల్సి ఉండగా..గురువారం రాత్రి అక్కడి సభా వేదికకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దాంతో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. జనం గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. ఇంటర్‌నెట్ సేవల్ని నిలిపివేశారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తడి నేలలతోపాటు రిజర్వ్ రక్షిత అటవీప్రాంతాలపై సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆదివాసీ గిరిజన నాయకుల వేదిక అనే సంస్థ ఈ ఘటనలకు పాల్పడిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చివేస్తోందని గిరిజన నేతలు ఆరోపించారు. శుక్రవారం సిఎం బీరెన్‌సింగ్..చురాచాంద్‌పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్, క్రీడావసతి కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. అందుకోసం ఏర్పాటు చేసిన సభావేదికతోపాటు క్రీడావసతి కోసం తెచ్చిన క్రీడా పరికరాలు, ఇతర వస్తువులను గిరిజనులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ ఘటన గురించి తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

# జార్ఖండ్ రాజ్‌భవన్‌లో మన్‌కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు



## వంద మంది విభిన్న రంగాల అతిథులకు ఆహ్వానం

**రాంచి, ఏప్రిల్ 28:** ప్రధాని నరేంద్రమోడీ నెలవారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమానికి 100 మంది అతిథులతో వీక్షించే ఏర్పాట్లుచేసినట్లు జార్ఖండ్ రాజభవన్ వర్గాలు తెలిపాయి. ప్రధానిమోడీ ఆరోజు ఇచ్చే మన్‌కీ బాత్ ప్రసంగం వీక్షించేందుకు వందమంది ప్రత్యేక అతిథులను కూడా ఆహ్వానించారు. వీరిలో పద్మా అవార్డీలు, క్రీడాకారులు, ఉపకులపతులు, పౌర సమాజానికి చెందిన పలువురిని ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మోడీ కీలక ప్రసంగం వినేందుకు వీలుగా రాజ్‌భవన్ దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీ మొట్టమొదటి మన్‌కీబాత్ ప్రసారం అయిన సంగతి తెలిసిందే. వందవ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ప్రముఖులందరి సమక్షంలో వందవ ఎపిసోడ్ వీక్షించనున్నట్లు గవర్నర్ సిపిరాధా కృష్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని ప్రసంగం ముగిసిన తర్వాత అహూతులందరికీ విందును కూడా ఏర్పాటు చేసారు. పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 81 నియోజక వర్గాల్లో ప్రతి చోటా కనీసం 100 మంది వ్యక్తులతో వంద కేంద్రాల్లో మన్‌కీబాత్ వీక్షించే కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పార్టీ నాయకులు కూడా ప్రధాని ప్రసంగం వినాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పోలింగ్ బూత్‌నుంచి బిజెపి నేతలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, మన్‌కీబాత్ యాప్‌పై తాముచేసిన కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేయాలని కోరారు. గత ఏడాది నవంబరు 27వ తేదీ ప్రసారం అయిన మన్‌కీబాత్‌లో జార్ఖండ్‌కు చెందిన లైబ్రరీమాన్‌గా పిలుచుకునే సంజయ్ కచ్ఛప్‌ను ప్రస్తావించారు. మారుమూల ప్రాంతాల వారికిసైతం విద్యాబోధన మద్దతు అందించారని, జార్ఖండ్‌లోని కోల్హన్ డివిజన్‌లోని 18 ప్రాంతాల్లో 18 లైబ్రరీలు సొంతంగా ఏర్పాటుచేసారని ప్రధాని ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఓరాన్ కచ్ఛప్‌ను సత్కరించి లైబ్రరీమాన్‌గా టైటిల్ అందించారు.

# బీహార్ జెడియు నేత దారుణ హత్య

**పాట్నా, ఏప్రిల్ 28:** బీహార్‌లోని జెడియు సీనియర్‌నాయకుడు కైలాశ్‌మహతో హత్యకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు ముందురోజు రాత్రి పొద్దు పోయాక ఆయన్ను కాల్చిచంపేసారు. కటిహార్ జిల్లాలోని బరారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయన ఇంటిక ఇసమీపంలో ఈ సంఘటన జరిగింది. 70 ఏళ్ల కైలాశ్‌పై దుండగులు అతిసమీపంనుంచి పలుమార్లు కాల్పులుజరిపారు. ఆయన పొట్ట తలలోకి తూటాలు చొచ్చుకుపోయాయి. భూతగాదాయే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, భద్రత కల్పించాలని కైలాశ్ కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులుచేసాడు. అంతలోనే ఈ హత్యజరగడం గమనార్హం. 70 ఏళ్ల జెడియునేత గత కొంతకాలంగా ప్రాణహాని హెచ్చరికలు అందుకుంటున్నాడు. దీనితో పోలీసుల దృష్టికి సైతం తీసుకెళ్లాడు. కైలాశ్ హత్యపై కేసునమోదుచేసామని, నిందితులను పట్టుకుంటామని కటిహార్ ఎస్‌డిపిఓ ఓంప్రకాశ్ తెలిపారు. నిందితులు ఆయనపై నాలుగైదు రౌండ్లు కాల్పులుజరిపినట్లు చెప్పారు.

# గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ముక్తార్ అన్సారికి ఐటి నోటీసు

**లక్నో,ఏప్రిల్ 28:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం వేస్తున్నతరుణంలో వారిన ఆర్థిక మూలాలను మొత్తం కూడా ధ్వంసంచేస్తోంది. అక్రమంగా కూడబెట్టిన సంపదపై ఫోకస్‌పెట్టిన యుపి ప్రభుత్వానికి తోడు ఇపుడు ఆదాయపు పన్నుశాఖ కూడా గాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ముక్తార్ అన్సారికి నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం ముక్తార్ బందా జైలులో ఉంటే జైలుకుతీసుకువెళ్లి మరీ నోటీసులు అందచేసారు. 0.207 హెక్టార్ల భూమి 12కోట్లకు ముక్తార్ అన్సారి కొనుగోలుచేసారు. గణేశ్‌దత్ మిశ్రాపేరిట రిజిస్ట్రేషన్‌చేసారు. ఈ మిశ్రా అన్సారి కంపెనీలో ఉద్యోగిగా ఉన్నాడు. ఐటిశాఖ ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేస్తూ మిశ్రాతో ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలని కోరింది.



23కిపైగా బినామీ ఆస్తులు ముక్తార్ అన్సారికి చెందిన వాటిని ఐటిశాఖ గుర్తించింది. మౌజా కపూర్పుర్ ప్రాంతంలో ఈ ఆస్థిని రిజిస్టరుచేసినట్లు తేలింది. రికార్డులు స్కానింగ్‌ద్వారా అధికారులు ఈ భూమి వివరాలను గుర్తించారు. మిశ్రాపేరిట అన్సారి సుష్మా, గీతారాయ్‌లనుంచి ఈ భూమిని 3.71 కోట్లకు కొనుగోలుచేసినట్లు ఉంది. అన్సారి భార్య అఫ్సన్ అన్సారిపేరిట ఉన్న నిర్మాణ కంపెనీపైనా ఐటిశాఖ ఫోకస్‌పెట్టింది. అన్సారి మామకు 1500 వాటాలు ఉన్నట్లు తేలింది. జెమ్‌షెడ్‌రాజాకు 3425 షేర్లు, ఆయన కుమారుడు అబ్బాస్ అన్సారికి 19,170 షేర్లు ఉన్నట్లు వెల్లడించింది. కంపెనీ ఇప్పటివరకూ 1.06 కోట్ల రూపాయల రుణాన్ని మిశ్రాపేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం తీసుకుంది. 90 లక్షల విలువైన స్థిరాస్థిని తనఖాకిందచూపించారు. వీటన్నింటికీ కూడా అన్సారికి పంపించి వివరాలుకోరినట్లు ఐటి అధికారులుత ఎలిపారు. అన్సారి ఆతడి భార్యపైనా కేసులు నమోదఅయిన తర్వాత ఐటిశాఖ కూడా దర్యాప్తును ముమ్మరంచేసింది. మనీలాండరింగ్ చట్టంపరిధిలో 2021లోనే అన్సారి, భార్యలపై కేసులునమోదయ్యాయి. మిశ్రాపేరిట అన్సారి అనేకస్థిరాస్తులను కొనుగోలుచేసారు. సుమారు 290 కోట్ల విలువైన ఆస్తులను యుపి ప్రభుత్వం స్వాధీనంచేసుకుంది. అలాగే 282 కోట్ల విలువైన అన్సారి స్థిరాస్తులను కూడా పోలీసులు ఖాళీచేయించారు.

# రూ.360 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వాధీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తాజాగా 360 కోట్లరూపాయల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఒకగ్రూపు కంపెనీల నుంచి స్వాధీనంచేసుకున్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెట్టినాడ్‌గ్రూప్‌పై నిర్వహించిన దాడుల అనంతరం ఈమొత్తాలను గుర్తించ స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న టాన్‌జెడ్‌కోపైనా ఇడి అధికారులు దాడులునిర్వహించారు. ఈనెల 24వ తేదీ పది ప్రాంతాల్లో సోదాలు దాడులు నిర్వహించారు. తమిళనాడు విద్యుత్‌పంపిణీసంస్థ ఆధ్వర్యంలోజరిగిన మోసం కుంభకోణానికి సంబంధించి ఈ సోదాలునిర్వహించారు. విశాఖ పట్టణం పోర్టునుంచి బొగ్గురవాణాకు సంబంధించి అధికమొత్తాలు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వందలకోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు అందాయి. ఇడి కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. తమిళనాడు డైరెక్టరేట్ విజిలెన్స్ అవినీతినిరోధక శాఖపరిధిలో ఈ సోదాలునిర్వహించారు. చెట్టినాడ్ గ్రూపునకు అనుబంధంగా ఉన్న సౌత్ ఇండియా కార్పొరేషన్ కార్యాలయాల్లోను, టాన్‌జెడ్‌కో మాజీ డైరెక్టర్, టాన్‌జెడ్కో ఇతర అధికారులు, మరికొందరు కీలక అధికారులపైనా దాడులునిర్వహించారు. మద్రాస్‌లోని వెస్ట్రన్ ఏజెన్సీస్ కార్యాలయంలోకూడా ఈ సోదాలు నిర్వహించారు. 360 కోట్ల విలువైన డిపాజిట్లను సౌత్ ఇండియా కార్పొరేషన్‌నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థఅయిన టాన్‌జెడ్కోలోని కొందరు అధికారులు కుమ్మక్కు కావడం వల్లన 2001: 2019మధ్యకాలంలో టాన్‌జెడ్కోకు విపరీత నష్టాలు సంభవించాయని ఇడి అధికారులు తేల్చారు.

ప్రాథమికంగా ఆరునెలలపాటు బిడ్‌ను కేటాయించారని, తర్వాత 19 ఏళ్ల పాటు పొడిగించారని, సంబంధిత పార్టీలు ఇన్‌జెక్షన్ ఉత్తర్వులు తెచ్చుకోవడంతో టెండరును పొడిగిస్తూ వెళ్లారని తేలింది. 100 ఏళ్లనాటి చెట్టినాడ్‌గ్రూప్ విభిన్నరంగాల్లో విస్తరించింది. సిమెంట్ ఉత్పత్తి, లాజిస్టిక్స్, నిర్మాణరంగాల్లో బలీయంగా ఉంది. ఆదాయపు పన్నుశాఖ కూడా కంపెనీగ్రూప్ కార్యాలయాల్లో సోదాలునిర్వహించి 700 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు గుర్తించింది. సిబిడిటి విభాగంకూడా ఇందుకు సంబంధించి జరిపిన ఐటి సోదాల్లో 23 కోట్లరూపాయలు స్వాధీనంచేసుకుంది.



# సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

**ముంబై, ఏప్రిల్ 28:** 2013 జూన్‌లో సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి జియా ఖాన్ మృతి కేసులో ముంబై సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. నటుడు సూరజ్ పంచోలీ దోషిగా నిరూపించే సాక్ష్యాలు లభ్యం కాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అంతకుముందు సూరజ్ తన ఇంటి నుంచి కోర్టుకు బయలుదేరుతున్న సమయంలో మీడియాతో మాట్లాడలేదు. చాలా ముభావంగా కనిపించారు. తల్లి జరీనా వహాబ్‌తో సూరజ్ కోర్టుకు బయలుదేరి వెళ్లాడు. సూరజ్ పంచోలీ కడిగిన ముత్యంలా బయటపడతారని అతని కుటుంబసభ్యులు చెప్పారు. 2013 జూన్ 3వ తేదీన బాలీవుడ్ నటి జియాఖాన్ ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. అయితే తాను రాసిన లేఖ ఆధారంగా జియా ఖాన్ ఆత్మహత్యకు సూరజ్ పంచోలీ కారణమని పేర్కొంటూ సెక్షన్ 306 కింద అరెస్టు చేయడం జరిగింది. జియో ఖాన్ రాసినట్లుగా చెబుతున్న లేఖను పోలీసులు జూన్ 10వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నటులు ఆదిత్య పంచోలీ జరీనా వహాబ్‌ల కుమారుడైన సూరజ్ పంచోలీ మృతురాలు జియాఖాన్‌తో సంబంధం నెరిపేవాడు. జియా ఖాన్ మృతికి కారణం ప్రియుడు సూరజ్ పంజోలీ అని జియా తల్లి రబియా ఖాన్ ఆరోపించారు. 2013 అక్టోబరులో సిబిఐ విచారణ కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా తన కూతురిది ఆత్మహత్యకాదని హత్యని ఆమె ఆరోపించారు. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు జులై 2014లో మహారాష్ట్ర పోలీసుల నుంచి కేసు సిబిఐకి బదలీ అయింది. తన కూతురు జియా ఖాన్ సూరజ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉండేదని చెప్పింది. 2012 నుంచే సూరజ్ జియా ఖాన్‌లు డేటింగ్‌లో ఉండేవారని చెప్పుకొచ్చింది.



# తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

**చెన్నై, ఏప్రిల్ 28:** తమిళనాడులో దారుణ ఘటన చోటు చేసుకుంది. సినీ ఫక్కీలో బిజెపి నేత దారుణ హత్యకు గురయ్యాడు. రాజకీయ ప్రత్యర్థులు కారుపై నాటు బాంబులతో దాడిచేసి నడిరోడ్డుపైనే హత్య చేశారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా ఈ హత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, బిజెపి నేత పిపిజి శంకర్, శ్రీపెరంబుదూరు పక్కనున్న వరకపురం పంచాయతీ కౌన్సిల్ అధ్యక్షుడిగా, బిజెపి ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. అయితే పార్టీ విధులు ముగించుకుని శంకర్ గురువారం రాత్రి చెన్నై నుంచి కారులో బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తన ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శంకర్, పూనమలీ సమీపంలోని నజరత్‌పేట జంక్షన్ వద్దకు కారు రాగానే ఓ ముఠా కారుపై నాటు బాంబు విసిరింది. దీంతో శంకర్ కారు దిగి పరుగు తీశాడు. దీంతో ప్రత్యర్థి ముఠా శంకరను వెంబడించింది. అనంతరం శంకర్‌ను వారు దారుణంగా హత్యచేశారు. ఇక ఈ హత్య సమాచార అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సిసిటివిలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే శంకర్ హత్యకు ఎన్నికల సమయంలో జరిగిన గొడవలేకారణమా? లేరియల్ఎస్టేట్‌కు సంబంధించిన వ్యవహారమే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# యోగి ప్రభుత్వాన్ని స్టేటస్ రిపోర్ట్ కోరిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** గ్యాంగ్‌స్టర్, సమాజ్‌వాదీ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు అతిక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రాఫ్ అహ్మద్ దారుణ హత్యోదంతంపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజక వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నుంచి విచారణ మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ జంట హత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టనుంది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ విశాల్ తివారీ ఈ పిల్‌ను దాఖలుచేసిన విషయం విదితమే. ఇటీవలే అతిక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన అతిక్ అహ్మద్, అష్రాఫ్ అహ్మద్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాగ్ రాజ్‌లోని ఓ ఆసుపత్రి వద్ద అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో చోటు చేసుకున్న ఈ హత్యోదంతం ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల వైఫల్యాన్ని చాటుతోందంటూ అడ్వొకేట్ విశాల్ తివారీ వ్యాఖ్యానించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర్యంగా పనిచేసే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు కావాలని కోరారు. విచారణ సందర్భంగా విశాల్ తివారీ తన వాదనలను వినిపించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో 183 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయని, అందులో ఫేక్ ఎన్‌కౌంటర్లే అధికంగా ఉన్నాయని విశాల్ తివారీ తెలిపారు. వాటన్నింటిపైనా సిబిఐ అధికారులు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ తన వాదనలను వినిపించారు. వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను లేవనెత్తింది. వాటన్నింటికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది. అతిక్ అహ్మద్-అష్రాఫ్ అహ్మద్‌లను తరలించడానికి వినియోగించిన పోలీసు వాహనాన్ని నేరుగా ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకెళ్లలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. ఆసుపత్రి ఆవరణ బయట వాహనాన్ని నిలిపివేసి అక్కడి నుంచి వారిని ఎందుకు లోనికి నడిపించుకుంటూ తీసుకెళ్లాల్సి వచ్చిందో వివరించాలని యోగి ప్రభుత్వాన్ని ఆదేశించింది ధర్మాసనం. పోలీసులు వారిని అలా తీసుకెళ్లడం వల్లే నిందితులు వారిపై కాల్పులు జరిపినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ఓ సమగ్రమైన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సూచించింది. అసద్ ఎన్‌కౌంటర్‌పైనా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గతంలో వికాస్ దూబె ఎన్‌కౌంటర్‌పై ఏర్పాటు చేసిన జస్టిస్ బిఎస్ చౌహాన్ కమిటీ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. దీనికి ముకుల్ రోహత్గీ సమాధానాలను ఇచ్చారు. దీనిపై విచారణను జరిపించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని అన్నారు.



# బిజెపిలో చేరిన బీహార్ జెడియు మాజీనేత అలోక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** జెడియు మాజీ నేత అజయ్ అలోక్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్విన్‌వైష్ణవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలోకి రావడం తన కుటుంబంలోకి చేరినట్లుగానే భావిస్తున్నట్లు అలోక్ చెప్పాడు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఇపుడు మోడి మిషన్ అమలవుతోందని, బిజెపి సిద్ధాంతాలను తాను బలంగా నమ్ముతున్నానని అందువల్లనే తాను బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. బీహార్ అధికార పార్టీ జెడియు అలోక్‌పై బహిష్కరణ వేటువేసింది. పార్టీ మాజీ అద్యక్షుడు ఆర్సీపిసింగ్‌కు అత్యంత సన్నిహితంగా వెళుతున్నాడన్న భావనతో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అలోక్‌పై వేటువేసారు. అలోక్ మంచి విశ్లేషకులని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని చెపుతూ ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శాంతిభద్రతలపై రాజీపడిన నితీష్‌కుమార్ తాను రూపకల్పన చేసిన సొంత పార్టీకి ఆయనే తూట్లు పొడుచుకుంటున్నారని ఆయన అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, మతపరమైన విద్వేషాలపరంగా రాజీపడిపోతున్నారని ఎద్దేవాచేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7517, మృతులు 28 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,32,344

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7517 కేసులు నమోదయ్యాయి. మృతి 28 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,32,344కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,47,024మంది కోలుకోగా 53,852మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,468 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,64,380కి చేరగా,80,10,995మంది వరకు కోలుకున్నారు.1,48,511మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,92,022కి చేరింది.అందులో 68,07,602మంది కోలుకున్నారు. 71, 800మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,838కి చేరింది.అందులో 40,43,869 మంది కోలుకున్నారు. 40,345మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,657కి చేరింది. అందులో 35,66,279మంది కోలుకున్నారు. 38,066 మంది మరణించారు.

# ఇంటర్‌లో 90% మార్కులు లేవని ఇల్లు అద్దెకివ్వనన్న ఓనర్

**బెంగళూరు, ఏప్రిల్ 28:** బెంగళూరులో అద్దె ఇళ్లల్లో ఉండే వారి కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! బాధితులు తమ వెతలను నిత్యం నెట్టింట్లో పంచుకుంటూ ఉంటారు. ఇలాంటి ఓ ఘటన ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన బంధువుకు ఇంటర్‌లో 90శాతానికిపైగా మార్కులు రాని కారణంగా ఇంటి యజమాని అద్దెకు ఫ్లాట్ ఇవ్వలేదంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద చర్చనే జరుగుతోంది. ఇందుకు సంబంధించి తన బంధువు, ఇళ్ల బ్రోకర్‌తో జరిపిన వాట్సాప్ సంభాషణ షేర్ చేశాడు. తన కజిన్ ఓ ఫ్లాట్ యజమానిని సంప్రదించినట్లు అతడు పేర్కొన్నాడు. ఆ తర్వాత ఫ్లాట్ యజమాని కోరిక మేరకు లింక్డ్‌ఇన్ ప్రొఫైల్, జాబ్ జాయినింగ్ లెటర్, విద్యార్హతలు, పాన్, ఆధార్ కార్డులతో పాటూ తన గురించి వివరిస్తూ ఓ 300పదాల వ్యాసం కూడా తన బంధువు రాసి పంపించాడని తెలిపాడు. రెండు రోజుల తర్వాత మధ్యవర్తి నుంచి తన కజిన్‌కు మేసేజ్ వచ్చిందని పేర్కొన్నాడు. ఫ్లాట్ యజమాని ఇల్లు అద్దెకు ఇవ్వనన్నాడని మధ్యవర్తి తన బంధువుతో చెప్పినట్లు వెల్లడించాడు. ఇంటర్‌లో 90శాతం మార్కులు రాకపోవడంతోనే ఫ్లాట్ అద్దెకు ఇవ్వనని యజమాని చెప్పినట్లు మధ్యవర్తి పేర్కొనడంతో తన బంధువుకు దిమ్మతిరిగినంత పనైందని వాపోయాడు.

# వివాదాల కేంద్ర బిందువు రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్

## నిస్సత్తువ జీవితంకంటే చనిపోవడమే మేలు

## తొలిసారి వీడియో విడుదల చేసిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్

**లక్నో, ఏప్రిల్ 28:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ ఎంపి బ్రిజ్ భూషణ్‌శరణ్‌సింగ్‌పై కేసునమోదుచేయాలన్న డిమాండ్‌తో నిరవధిక ఆందోళనచేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు ఢిల్లీపోలీసులు చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టంచేసారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీం బెంచ్‌కు అఫిడవిట్ దాఖలు చేసారు.



ఆరు సార్లు ఎంపి అయిన 66 ఏళ్ల బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్ తరచూ వివాదాల్లోనే కొనసాగారు. ఒక రెజ్లర్‌ను వేదికపైనే కొట్టిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడి హత్యను కెమేరాసాక్షిగా వెల్లడించి మరోసారి వివాదాల్లో ఇరుక్కున్న శరణ్‌సింగ్ ఇపుడు తాజాగా రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమాఖ్యకు గడచిన 12 ఏళ్లుగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఏసియా సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో కైసర్‌గంజ్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అందరూ శక్తిశాలి అని పిలుచుకుంటారు. యువకునిగా ఎక్కువకాలం అయోధ్యలోని అఖాడాల్లోనే గడిపాడు. ఐదుసార్లు బిజెపి ఎంపిగా ఎన్నికయ్యాడు. 2009లో ఎస్‌పి అభ్యర్థిగా కూడా ఎన్నికయ్యాడు. గతంలో గోండా, బలరామ్‌పూర్‌లనుంచి ఎన్నికయితే ఇపుడు కైసర్‌గంజ్ నుంచి ఎన్నికయ్యారు. హిందూత్వ సిద్ధాంతాలను బలంగా నమ్మే శరణ్‌సింగ్ ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలతో మంచి సంబంధాలున్న వ్యక్తి. 1989లో అయోధ్యమసీదు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. కర్‌సేవకునిగా చెప్పుకునే బ్రిజ్‌భూషణ్ బాబ్రీ మసీదు ఉద్యమంలోకూడా పాల్గొన్నాడు. ఎల్‌కె అద్వాని, ఎంఎంజోషి, ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లతో పాటు బ్రిజ్‌భూషణ్‌పేరు కుడా ఆనాడు పోలీసులు నమోదు చేసారు. అదేసమయంలో దావూద్ ఇబ్రహిం గ్యాంగ్ సభ్యులకు సహకరించాడన్న ఆరోపణలున్నాయి. అరుణ్‌గాల్లి అనుచరుడి కాల్చివేతలో నిందితుడిగా కూడా ఉన్నాడు. సుభాష్ ఠాకూర్, జయేంద్ర ఠాకూర్, పరేశ్‌దేశాయ్‌లు అరుణ్‌గాల్లి హత్యకేసులో నిందితుడు. టాడా చట్టం కింద కూడా డికంపెనీతో లింకులున్నాయని కేసులునమోదయ్యాయి. ప్రస్తుతం ఆయనపై హత్యాయత్నం, దాడులు, దోపిడీ కేసులున్నాయి. సుమారు 50కిపైగా విద్యాసంస్థలు నడుపుతున్నాడు. ఫార్మసీ, లా, వ్యవసాయం ఇతర కోర్సులు ఆయన సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షమందికిపైగా ఉన్నారు. ప్రతి ఏటా పలువురు విద్యార్థులకు ఫీజులు రాయితీ కూడా ఇస్తుంటాడని తేలింది. ఆతని కుమారుడు ప్రతీక్‌భూషణ్ గోండానుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్యలో పెద్దకుమారుడు కరణ్‌సింగ్ పాలకవర్గసభ్యుడు



# పవార్, ఉద్ధవ్‌కు షాక్!

## పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ సంచలన వ్యాఖ్యలు

**ముంబై, ఏప్రిల్ 28:** మహారాష్ట్రలో మరోసారి పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ సంచలన కామెంట్స్ చేశారు. ఉద్ధవ్ వర్గం శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన 33 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పొలిటికల్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్‌లో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు షిండే గ్రూప్‌తో టచ్‌లో ఉన్నారని మంత్రి ఉదయ్ సమంత్ పేర్కొన్నారు. అలాగే మహాబలేశ్వర్‌లోని సిఎం షిండేతో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రహస్యంగా సమావేశమయ్యారని అన్నారు. కాగా ఉదయ్ సమంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. సిఎంకు మద్దతు తెలిపేందుకు రెడీగా ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఖర్ఘర్ ఘటన తర్వాత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆ పదవి నుంచి తప్పిస్తారనే చర్చలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా షిండే వ్యవహార శైలి వల్ల బిజెపి మంత్రులు, నాయకుల్లో ఆగ్రహం పెరుగుతోందని, సిఎం పలు ఫైళ్లను క్లియర్ చేయడం లేదని తెలిసింది. బిజెపి రాష్ట్ర నేతలు హైకమాండ్‌కు సమాచారం అందించినప్పటికీ, కర్ణాటక ఎన్నికల వరకు వేచి ఉండాలని రాష్ట్ర నాయకత్వానికి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి.

ఇదే సమయంలో ఎన్సీపి నేత అజిత్ పవార్, బిజెపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. దీంతో అజిత్ పవార్ మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి అని ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ స్పందించి తన చివరి శ్వాస వరకు ఎన్సీపిలోనే ఉంటానని స్పష్టం చేశారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో బాంబు కలకలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు ఉందంటూ ఓ యువకుడు పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వడం కలకలం రేపింది. మొదట బాంబు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. చివరికి అదంతా బూటకని తేలడంతో వారు కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరా గాంధీ విమానాశ్రయంలో బాంబు పెట్టారు..వెంటనే అప్రమత్తం కావాలి అని ఓ యువకుడు పోలీసులకు కాల్ చేసి చెప్పాడు. దీంతో తక్షణమే ప్రత్యేక బృందాలు ఎయిర్‌పోర్టుకు చేరుకొన్నాయి. బాంబు కోసం గాలింపు చేపట్టాయి. అయినా బాంబు జాడ లభించలేదు. దీంతో అధికారులు సదరు యువకుడికి తిరిగి ఫోన్ చేశారు. కానీ అప్పటికే ఆ యువకుడు ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో ఇదంతా బూటకమని తేలింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు అతని ఫోన్ లొకేషన్ తెలుసుకొన్నారు. అతను ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ చెందిన 20యేళ్ల జాకీర్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.69 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.62 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 28:** ప్రపంచదేశాల్లోకరోనా రోజురోజుకూ కొత్త కేసులతో బెంబేలెత్తిస్తోంది. చిన్నదేశాల్లో అయితే మరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.62 లక్షలమందిచనిపోయారు. మరో 39,355 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.87 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లమందికికరోనాసోకి 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.15లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.64 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,593 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,717మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 27,125 మందిచనిపోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,054 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు ప్రకటించిన హెల్త్‌బులిటెన్ల వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరేబియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడకి ఏడాదికి రూ.50 కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాదిపొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లు కూడా మరింత శక్తివంతం అవుతాయి.

ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరేబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్టు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్లు ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్‌కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతో పోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.



## వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్ లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ ్‌జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదుచొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమంచేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యంఛేదించింది. తొలతుబ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండుజట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

## మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

### క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ట మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



## ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్ వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుటుంబాలతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లీ దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుటుంబాల్లు దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లీ పాఫ్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్ వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

## లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీ లోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్ తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.

# వాణిజ్యం

## గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ

**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బిఎన్‌పి పరిబాస్, డిబిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజుహో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది.



హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.

## వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్టంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకు రానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

## కొఫొర్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫొర్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫొర్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫొర్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.